

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్

12 పేజీలు | శనివారం | నవంబర్ 11, 2023 | www.navatelangana.com

జననేతకు జనం నీరాజనం..

- నామినేషన్ వేసిన బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి
- విజయోత్సవ ర్యాలీని తలపించిన నామినేషన్ ర్యాలీ

12 లో..







మేడ్చల్ జిల్లా ఓటర్లు 28 లక్షలు

- 2,28,922 పెరిగిన ఓట్లు
- పెద్ద నియోజకవర్గంగా కుత్బుల్లాపూర్
- చిన్న నియోజకవర్గం కూకట్‌పల్లి
- ఓటరు తుది జాబితా విడుదల



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో మొత్తం ఓటర్లు 28,19,067 గా తేలింది. ఆగస్టులో విడుదలైన మూసాయిదాతో పోల్చితే 2,28,922 ఓటర్లు పెరిగారు. రెండు నెలల క్రితం విడుదలైన ముసాయిదా ఓటరు జాబితా ప్రకారం జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో మొత్తం ఓటర్లు 25,90,145గా తేలింది. జనవరిలో విడుదల చేసిన ఓటర్ ముసాయిదా లెక్క ప్రకారం ఈ సంఖ్య 65,194కు పెరిగినట్టు తెలుస్తుంది. శుక్రవారం విడుదలైన ఫైనల్ జాబితా ప్రకారం 2,28,922 ఓటర్లు పెరిగారు. జిల్లాలో ముసాయిదా లెక్కల ప్రకారం పురుష ఓటర్లు 13,44,351 మంది, మహిళా ఓటర్లు 12,45,469 మంది ఓటర్లు ఉన్నారు. ఇక ఇతరులు 325గా నమోదయ్యారు. సెప్టెంబర్ 19 వరకు జాబితాలో మార్పులు చేర్పులతో పాటు కొత్తవారికి ఓటు హక్కు నమోదు చేసుకున్నందుకు ఎన్నికల అధికారులు అవకాశం ఇచ్చారు. ప్రస్తుతం వెలువడిన తుది జాబితా ప్రకారం జిల్లాలో పురుష ఓటర్లు 14,59,629 మంది, మహిళా ఓటర్లు 13,59,057 మంది ఓటర్లుగా తేలింది. ఇతరు 381 మంది ఉన్నారు.

రెండు నెలల కిందటి ముసాయిదాతో పోలిస్తే జిల్లాలో పురుష ఓటర్లు 1,15,278 మంది, 1,13,588 మం ది, ఇతరులు 56 మంది పెరిగారు. ఫైనల్ ఓటర్ జాబితా ప్రకారం జిల్లాలో ఉన్న 5 నియోజకవర్గాల్లో ఓటర్లు ఈ విధంగా ఉన్నారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో..

	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
ముసాయిదా తర్వాత	3,36,349	3,03,071	128	6,39,548
ఫైనల్ జాబితా	3,66,660	3,32,223	159	6,99,042
పెరుగుదల	30,311	29,152	31	59,494

మేడ్చల్ నియోజకవర్గంలో..

	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
ముసాయిదా తర్వాత	2,93,045	2,74,627	39	5,67,711
ఫైనల్ జాబితా	3,28,222	3,09,568	48	6,37,838
పెరుగుదల	35,177	34,941	9	70,127

మిగతా 9 లో...

ఎరుపెక్కిన ముషీరాబాద్

కార్మిక లోకంతో కలిసి నామినేషన్ దాఖలు చేసిన సీపీఐ(ఎం) ముషీరాబాద్ అభ్యర్థి దశరథ్

- యువ నాయకుడు దశరథ్‌ను అసెంబ్లీకి పంపించాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డీజీ నరసింహారావు
- ప్రజా సమస్యలపై పోరాడే ఏకైక పార్టీ సీపీఐ(ఎం) : సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం శ్రీనివాస్

వార్త మెయిన్ పేజీలో...









కిక్కిరిసిపోయిన రిటర్నింగ్ కార్యాలయాలు

చివరిరోజు జోరుగా నామినేషన్లు

నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో శుక్రవారం పెద్దఎత్తున నామినేషన్లు దాఖలయ్యాయి. ఈ నెల 3న ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ 10వ తేదీ వరకు కొనసాగింది. శుక్రవారం చివరి రోజుకావడంతో ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయాలు అభ్యర్థులతో కిటకిటలాడాయి. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేయడంతో సందడి నెలకొంది. పలు చోట్ల అభ్యర్థులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. రోడ్‌షోలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కుటుంబసభ్యులతో కలిసి నగరంలో ప్రధాన రహదారులల్లో భారీ ర్యాలీ నిర్వహించారు.

బీఆర్ఎస్ మహేశ్వరం ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి సబితా ఇంద్రారెడ్డి భారీ ర్యాలీతో శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. అలాగే బీఆర్ఎస్ గోషామహల్ ఎమ్మెల్యే అభ్యర్థి నందకిషోర్ వ్యాస్ (బిలాల్) అబిడ్స్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు.

కాంగ్రెస్ సనత్ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోటా నీలిమ, బీజేపీ జూబ్లీహిల్స్ అభ్యర్థి శ్రీలంకల దీపక్ రెడ్డి, బీజేపీ ఎల్బీనగర్ అభ్యర్థి సామ రంగా రెడ్డి, బీజేపీ కంటోన్మెంట్ అభ్యర్థి, శ్రీగణేష్, బీజేపీ మేడ్చల్ అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డిలు నామినేషన్‌లను దాఖలు చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
శనివారం | నవంబర్ 11, 2023 | www.navatelangana.com

గోషామహల్ బీఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన నందకిషోర్ వ్యాస్

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నందకిషోర్ వ్యాస్ (బిలాల్) అబిడ్స్ జిహెచ్ఎంసి కార్యాలయంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గోషామహల్ నియోజకవర్గంలో వివిధ పార్టీలకు అవకాశం ఇచ్చారన్నారు. ఈసారి బీఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. తనను గెలిపిస్తే గోషామహల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ప్రజలను కోరారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శోభన్ రెడ్డి, ఆర్వి మహేందర్ కుమార్, మాజీ కార్పొరేట



ర్ మమత సంతోష్ గుప్తా, ఆనంద్ గౌడ్, సంతోష్ గుప్తా, ఆనంద్ సింగ్, పూజా వ్యాస్, పెద్ద ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ

● కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ- సిటీబ్యూరో

ఎన్నికల రోజు పోలింగ్ ప్రక్రియను సునిశితంగా పరిశీలించడానికి మైక్రో అబ్జర్వర్లను నియమించడం జరిగిందని డిప్యూటీ డీ.ఈ.ఓ, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శుక్రవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో మైక్రో అబ్జర్వర్ల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీ.ఈ.ఓ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... మైక్రో అబ్జర్వర్లు (సూక్ష్మ పరిశీలకులు) పోలింగ్ రోజు ఆయా పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ ప్రారంభమయ్యే సమయాన్ని, పోలింగ్ ముగిసే సమయాన్ని గమనించాలన్నారు. ఈ.వీ.ఎంల పనితీరుపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, గ్రీన్ పేపర్ సీల్, క్రమ



సంఖ్యలను నమోదు చేసుకోవాలని తెలిపారు. మాక్ పోల్ నిర్వహణను పరిశీలించాలని, పోలింగ్ ఏజెంట్లను అనుమతించారో లేదో చూడాలని తెలిపారు. మాక్ పోల్‌లో భాగంగా 50 ఓట్లను పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో వేసి వాటిని సి.ఆర్.సి (క్లోజ్, రిజల్ట్, క్లియర్) ద్వారా క్లియర్ చేయాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్లకు దారులను పరిశీలించడం, ఏ.ఎస్.డి (ఆబ్సెంట్, షిఫ్టెటెడ్, డూప్లికెట్ ఓటర్ల) జాబితాను పరిశీలించాలని తెలిపారు. ఓటరుకు వేసే సిరను పరిశీలించాలని తెలిపారు. 17ఏ రిజిస్టర్‌లో ఓటర్ల వివరాలను నమోదు చేసే విధానాన్ని, సీక్రసీ ఓటింగ్, పోలింగ్ ఏజెంట్ల ప్రవర్తన, ఫిర్యాదులను పరిశీలించాలని తెలిపారు. మైక్రో అబ్జర్వర్లు పరిశీలనలో ఏ విధమైన సందేహాలు ఉన్నా వెంటనే జనరల్ అబ్జర్వర్ లకు తెలియజేయాలన్నారు. ఈ సందర్భంగా మైక్రో అబ్జర్వర్ల నుండి ఫారం-12 పోస్టల్ బ్యాలెట్ ను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మైక్రో అబ్జర్వర్లు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దీపాలతోనే దీపావళి జరుపుకుందాం

● పర్యావరణాన్ని కాపాడుకుందాం.. హైదరాబాద్ జిందాబాద్



నవతెలంగాణ-ముషీరాబాద్

సాంప్రదాయకంగా దీపాలతోనే దీపావళి పండుగ జరుపుకుందామని హైదరాబాద్ జిందాబాద్ ప్రధాన కార్యదర్శి వీరయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద హైదరాబాద్ జిందాబాద్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ 50 సంవత్సరాలకు పైగా మనం మన సాంప్ర దాయంగా, మతాలకు అతీతంగా దీపాలతోనే దీపావళి జరుపుకుంటున్నామన్నారు. అజ్ఞానం మీద జ్ఞానం విజయం, చీకటి మీద వెలుగు విజయం కాబట్టి ఇది వెలుగుల పండుగ అన్నారు. ఈ టాపకాయలు మధ్య వచ్చాయాని, వీటిని మధ్యలో వదిలేద్దామన్నారు. రకరకాల కాలుష్యాల వల్ల విడుదలయ్యే అతిసూక్ష్మ ధూళికణాలు గాలిలో తేలియాడుతూ ఉంటాయని, మనుషుల శ్వాసకోశాలలోకి చేరే అవకాశం వుందని శాస్త్రవేత్తలు, వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నాం న్నారు. పటాసుల వాళ్ల విషవాయువుల ప్రభావం వృద్ధులకు, చిన్నపిల్లలకు చాలా తీవ్రంగా వుంటుందని, ప్రాణాంతకంగా మారే అవకాశాలు చాలా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిందాబాద్ నాయకులు మోహన్ నాయుడు, సుకుమార్, సైదులు, సంగీత, హస్మిత, పావన్, విజరు తదితరులు పాల్గొన్నారు.

'17న పారిశ్రామికవేత్తల ఆత్మీయ సమ్మేళనం'

● ఎంఎంఎన్ వ్యవస్థాపక చైర్మెన్ మడిపడిగె రాజు



నవతెలంగాణ-హిమాయత్ నగర్

వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం మిలియన్ నెట్ వర్క్(ఎంఎంఎన్) ఆధ్వర్యంలో ఈ నెల 17న నగరంలోని నోవాటెల్ హోటల్లో నిర్వహించనున్నట్లు ఆ సంస్థ వ్యవస్థాపక చైర్మెన్ మడిపడిగె రాజు వెల్లడించారు. ఈ మేరకు హిమాయత్‌నగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ సంస్థలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న చిన్న, చిన్న వ్యాపారుల నుంచి రూ.లక్షల కోట్లు టర్నోవర్ చేసే కంపెనీల వారు సభ్యులుగా ఉన్నారన్నారు. అతి తక్కువ కాలంలోనే వందలాది మంది సభ్యులుగా చేరారని చెప్పారు. ఈ ఆత్మీయ సమ్మేళనం ద్వారా వ్యాపారస్తులు, పారిశ్రామికవేత్తలు వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవడానికి అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేసుకునే అవకాశం లభిస్తుందన్నారు. 17న జరిగే ఆత్మీయ సమ్మేళనంలో ప్రపంచం నలుమూలల నుంచి 400 మందికిపైగా సభ్యులు పాల్గొంటారని చెప్పారు. ముఖ్య అతిథులుగా సౌత్ ఇండియా షాపింగ్ మాల్ అధినేత ఎస్. రాజమౌళి, వాసవీ బిల్డర్స్ అధినేత విజయకుమార్ పాల్గొంటారన్నారు. తమ సంస్థలో సభ్యులుగా చేరదలుచుకున్న వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు 9306012345, 9965624111 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సంస్థ ప్రతినిధులు సిద్దార్థ, శ్రీనివాస్, శ్రీకాంత్, సమన్, జ్యోతి, రాజేశ్వరి, తేజస్వీ, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ధన్వంతరి జయంతి



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

తెలంగాణ ప్రభుత్వం ఆయుష్ శాఖ కింగ్ కోఠి ప్రభుత్వ ఆయుర్వేద పాలి క్లినిక్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శ్రీ భగవాన్ ధన్వంతి జయంతి సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కింగ్ కోఠి జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ర్యాలీని ప్రారంభించి పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 8వ జాతీయ ఆయుర్వేద దినోత్సవ వేడుకలు-2023 ఘనంగా నిర్వహిస్తున్నందుకు ఆయుర్వేద వైద్యులను అభినందించారు. ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ 2016 నుంచి ఈ ఉత్సవాలు నిర్వహింపబడుతున్నాయన్నారు. ఈ సందర్భంగా ప్రతిరోజు అందరికీ ఆయుర్వేదం, ఒక ఆరోగ్యం కోసం ఆయుర్వేదం అనే నినాదాలను ఆలపించి ధన్వంతరి చిత్రపటానికి పూలమాలవేసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసరావు. డాక్టర్ రాందాస్, ఫార్మసిస్టు సంధ్య, వీరేం దర్, యునాని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉమేరా, ఏఆర్‌టి మెడి కల్ ఆఫీసర్ డాక్టర్ సవిత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'రాజ్యాధికారమే తమ లక్ష్యం'

● 119 అసెంబ్లీ స్థానాల్లో పోటీ

● నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు షేక్ జలీల్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాధికారమే లక్ష్యంగా అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ)గా ఏర్పడి 119 అసెంబ్లీ స్థానాలకు పోటీ చేసి చరిత్ర సృష్టించబోతున్నామని నవరంగ్ కాంగెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు షేక్ జలీల్ ప్రకటించారు. అన్ని రాజకీయ పార్టీల ఒత్తిడి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ అమరవీరుల ఆత్మ గౌరవం కోసం నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు జెండా ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను కలుపుకొని సామాజిక సమానత్వం, సామజిక న్యాయం, సామాజిక సౌభ్రతృత్వం కోసం ప్రజలందరికీ కూడు, గుడ్డ, విద్య, వైద్యం, నివాసం, ఆర్థిక అభివృద్ధి, పేదరిక నిర్మూలన, మహిళలకు 50 శాతం రిజర్వేషన్, ముస్లింలకు (షేక్‌లు, సయ్యద్లు, పఠానులు, మొగలులకు) 12 శాతం కేటాయిస్తామన్నారు. ఆకలి కేకలతో అల్లాడు తున్న తెలంగాణ ప్రజలకు 'మోడీ హటావ్ దేశ్ కో బచావ్' అనే నినాదంతో బీజేపీలోని మతత్వ శక్తులను ఓడించాలన్నారు. నవరంగ్ కాంగ్రెస్ పార్టీకి సున్నీ, షియా, అహలె సున్నతి, సున్న తుల్ జమాత్ ముస్లిం పర్సనల్ లా బోర్డు వారి మద్దతు ఉందని తెలిపారు. ప్రచారానికి వెళుతున్న తమ పార్టీ అభ్యర్థులను బీజేపీ, ఎంఐఎం పార్టీ నాయకులు బెదిరింపులకు గురి చేస్తున్నారని, పాత బస్తీ ఓవైసీ సొత్తు కాదన్నారు. ఈ సమావేశంలో ముస్లిం ఐక్యవేదిక జాతీయ గౌరవాధ్యక్షులు మునీర్ అహ్మద్ షరీఫ్, నవరంగ్ పార్టీ తెలంగాణ ఇంచార్జి బాబర్ షేక్, వివిధ నియోజకవర్గాల అభ్యర్థులు, పాల్గొన్నారు.

ఐటీ దాడులు హాస్యాస్పదం..

నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో-చైర్మన్ పొంగులేటి శ్రీనన్నపై ఐటి దాడులను టిఎస్ జేఏసీ, ఓయూ జేఏసీ నేతలు పూసల రమేష్, సాగాబోయిన పాపారావులు ఎన్నికల సమయంలో ఐటీ దాడులు హాస్యాస్పదంగా ఉందన్నారు. ఐటీ దాడులు వారు తీవ్రంగా ఖండించారు. మోడీ, కేసీఆర్



కలిసి పొంగులేటి శ్రీనన్న ప్రజా దరణ చూసి ఓర్వలేక ఐటి, ఈడి దాడులకు పాల్పడటం విడ్డూరంగా ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రజలు తగిన గుణ పాఠం చెప్తారని. ఐట, ఈడి దాడులు ఆపకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని విద్యార్థి నేతలు హెచ్చరించారు.



నవతెలంగాణ-అంబర్ పేట: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రోహిన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ పులి జగన్, సీనియర్ నాయకులు నాగేష్ గౌడ్ తదితర నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
శనివారం | నవంబర్ 11 2023 | www.navatelangana.com

భారీ జన సమీకరణ మధ్య మేకల నామినేషన్

నవతెలంగాణ-ఓయూ

బీజేపీ సికింద్రాబాద్ అభ్యర్థి మేకల సారంగపాణి శుక్రవారం బౌద్ధ నగర్ తన నివాసంలో నుండి భారీ ర్యాలీ, వివిధ కళారూపాలతో బీజేపీ రాష్ట్ర స్థాయి, జిల్లా ,స్థానిక నేతల సమక్షంలో సికింద్రాబాద్ కార్యాలయంలో తన నామినేషన్ దాఖలు చేశారు. రానున్న ఎన్నికలల్లో సికిం ద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని బీజేపీ జెండా ఎగురవేస్తున్నట్లు ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గరికపాటి రామ్మోహన్ రావు,శ్యామ్ సుందర్ , నాగేశ్వర్ రెడ్డి, సుక్క గణేష్ ముది రాజ్ నేతలు



కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కోటా నీలిమ నామినేషన్ దాఖలు





నవతెలంగాణ-బేగంపేట్

సనత్ నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోటా నీలిమ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. మొదట బల్కంపేట్ ఎల్లమ్మ తల్లి ఆలయంలో నామినేషన్ పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు నీలిమ విజయం సాధించాలని ఆశీర్వాదం చేశారు. మోండ మార్కెట్‌లోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద.. నుంచి నామినేషన్ కోసం భారీ ర్యాలీ నిర్వహించారు. ఇంద్రగాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. రామ్ గోపాల పేటలోని దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మోండ మార్కెట్ నుండి ప్రారంభమైన ర్యాలీ రావమ్‌గోపాల్ పేట్, ప్యాట్నీసెంటర్ మీదుగా జీహెచ్‌ఎంసీ కార్యాలయానికి భారీ ర్యాలీతో చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు,యువకులు పాల్గొన్నారు. అనంతరం జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో తన నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తనపై నమ్మకంతో సీటు కేటాయించిన కాంగ్రెస్ పెద్దలకు పేరుపేరునా ధన్యవాదములు, కృతజ్ఞతలు ప్రకటించారు. తనకు ఒక్క అవకాశం ఇస్తే అవినీతి రహిత పాలన అందిస్తూ.. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూసుకుంటానని హామీ ఇచ్చారు. గత తొమ్మిది సంవత్సరాల అహంకారపూరిత పాలనకు ముగింపు పలకాల్సిన అవసరం వచ్చిందని పిలుపునిచ్చారు.

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో "ఆకాడ్‌ఎక్పో" ప్రారంభం



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

గత రెండు దశాబ్దాల నుంచి చాలా మందికి విద్యార్థులకు ఉన్నత విద్య అందించి, వారి బంగారు భావిష్యత్తుకు బాటులు వేసి నేడు వారు అనేక ఉన్నత పదవులు, ఉన్నత శిఖరాలకు ఎదిగేందుకు "సుశీల ఎడ్యుకేషన్ సొసైటీ" విద్యాసంస్థ ఒకదారి చూపించిందని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, మాజీ ఎమ్మెల్యే పి.విష్ణువర్ధన్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం విద్యా లయం జ్ఞాన క్షేత్ర హై స్కూల్, వెంకటగిరి యూసుఫ్‌గూడ డివిజన్, జూబ్లీహిల్స్ నియో జక వర్గంలో శుక్రవారం "ఆకాడ్‌ఎక్పో"ని లాంఛనంగా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నేడు విద్యార్థుల భవిష్యతకు నేటి సమాజానికి, భవితరాలకి చదువు అనేది అవ సర మని, అందులో ముఖ్యంగా తల్లిదండ్రుల తర్వాత గురువులకి ఆ స్థానం దక్కుతుం దన్నారు. విద్యార్థులకు బాల్య దశలోనే మంచి, చెడులు గూర్చి దిశ నిర్దేశం చేసి వారిని సరైన బాటలో నడిపించి, ఉన్నత చదువులు చెప్పించే ఉపాధ్యాయులకి ధన్యవాదులు తెలియజేశారు అనంతరం ఎక్పోలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని సందర్శించి వారు ప్రదర్శించిన్న క్రియేటివిటీని (సృజ నాత్మక)ను అడిగి తెలుసుకున్నారు. ముందుగా స్కూలు యాజమాన్యం ఏ.సంతోష్ కుమార్ యాదవ్, ఏ.కవిత ముఖ్య అతిథిగా హాజరైన మాగంటి గోపీనాథ్, పి.విష్ణువర్ధన్‌రెడ్డి బి. రామ లింగయ్య డిప్యూటీ ఐఏఎస్, షేక్‌పేట్ వారికి శాలువతో సత్కరించారు. కార్యక్ర మంలో సుశీల్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఫౌండర్ ఏ.బాలయ్య యాదవ్, సెక్రటరీ ఏ.సత్య నారాయణ రాజు యాదవ్, ట్రెజరర్ ఏ. సురేంద్ర యాదవ్, జనరల్ సెక్రెటరీ ఏ. శ్రీశైలం యాదవ్, అఫ్జల్ ఖాన్, తిరుపతి, గోవర్ధన్‌రెడ్డి, కుమార్ నాయుడు, గాంధీ, విజయ యాదవ్ మొదలైన వారు ఉపాధ్యా యులు, విద్యార్థి విద్యార్థినులు వారి తల్లిదండ్రులు, తదిత రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

- మంత్రి తలసాని శ్రీనివాస్

నవతెలంగాణ-బేగంపేట్

ఎవరు ఎన్ని చెప్పినా రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు యథావిధిగా కొనసాగుతాయని సనత్‌నగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. శుక్రవారం వెస్ట్ మారేడ్ పల్లిలోని తన నివాసం వద్ద నియోజకవర్గ పరిధిలోని క్రిస్టియన్, ముస్లిం మైనార్టీ ప్రతినిధుల తో వేరువేరుగా జరిగిన సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం ఏర్పడిన తర్వాత అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని, ముఖ్యంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం, దళిత బంధు, బంధు పథకాల క్రింద



అనేకమంది అర్హులకు లబ్ది చేకూర్చామని, మిగిలిన వారికి కూడా తిరిగి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత అందజేస్తా మన్నారు. నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో మూడోసారి భారీ మెజార్టీతో గెలిచి హ్యాట్రిక్ సాధిస్తానని తెలిపారు. నియోజకవర్గ ప్రజల సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై తనకు పూర్తి స్థాయి అవగాహన ఉన్నదని తెలిపారు. ఈ సమావేశంలో ప్రశాంత్, జయరాజ్, సామెల్, దయాకర్, శ్యామ్ సన్, ముస్లిం ప్రతినిధులు ఫహీం, అఖిల్, ఆరీఫ్, మోహిన్, రజాక్, షఫీ తదితరులు ఉన్నారు.

మధురానగర్ కాలనీ వాసులతో బ్రేక్ ఫాస్ట్ సమావేశం

నవతెలంగాణ-జూబ్లీహిల్స్



జూబ్లీహిల్స్ నియో జకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపినాథ్ ఆధ్వ ర్యంలో వెంగళ్‌రావు నగర్ డివిజన్‌లోని మధురానగర్ బి బ్లాక్‌లో కాలనీ వాసులు శుక్రవారం బ్రేక్ ఫాస్ట్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ వీధి దీపాలు సీసీటీవీ కెమెరాలు, సీసీ రోడ్లు మురు గు కాల్వల పనులు, పార్క్‌లు, సంక్షేమ పథకాలు ఎన్నో మన కేసీఆర్ నాయకత్వంలో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అందించారని, తెలంగాణ దేశంలో నెం.వన్‌గా తీసుకురావడానికి ఒక్క కేసీఆర్ వల్ల మాత్రమే సాధ్యమని వారు అన్నారు. కాలనీ వాసులు అందరు మరోసారి జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ గారికి హ్యాట్రిక్ విజయం అందిస్తారని హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దేదీప్యరావు, కాలనీ వాసులు ఎన్.మనో హర్ రావు ,కమలాకర్ రావు, సదాశివరెడ్డి, వెంకటేశ్వరరావు, రవీంద్ర,కోడే సాంబశివరావు గంగా రెడ్డి,సత్యనారాయణ రాజు,డి.నాగార్జునరెడ్డి, దాస్ ,శివారెడ్డి , కోడే సాంబశివరావు,ంామ కృష్ణ, గంగారెడ్డి,సీనియర్ నాయకులు వేణు,శ్రీనివాస్ గౌడ్, పూజారి బాలరాజు,పవన్ ముదిరాజ్, కట్టా లక్ష్మి, విజయ, తదితరులు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి నామినేషన్ దాఖలు

నవతెలంగాణ-జూబ్లీహిల్స్



బీజేపీ జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం బీజే పీ అభ్యర్థి శ్రీలంకల దీపక్ రెడ్డి షేక్‌పేట ఎంఆర్ఓ కార్యాలయంలో శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి (కేంద్ర టూరి జం శాఖ మంత్రి ఈశాన్య రాష్ట్రాల ఇన్‌చార్జి) వారితోపాటు హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు గౌతమ్‌రావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు శ్రీ విష్ణువర్ధన్‌రెడ్డి, గరికపాటి రామ్మోహన్‌రావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. వారితోపాటు జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియో జకవర్గం నుండి వేలాదిమంది ప్రజలు కార్యకర్తలు నాయకులు మహిళలు ఈ కార్యక్రమాన్ని పాల్గొని విజ యవంతం చేశారు.

కేంద్ర సంఘంలో ముజీబ్‌కి సముచిత స్థానం ఇవ్వాలని తీర్మానం

నవ తెలంగాణ- సిటీ బ్యూరో



ఈనెల 17వ తేది తర్వాత టీఎన్జీఎస్ కేంద్ర సంఘ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శి పదవుల కోసం జరగనున్న సమా వేశంలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర సాధన మలిదశ ఉద్యమకారుడు, రాజేందర్ నగర్ ముద్దుబిడ్డ, ఉద్యోగుల ప్రియతమ నాయకుడు సంఘ సేవకుడు, అనేక బిరుదులు పొందిన డా.యస్.ఎం.హుస్సేని (ముజీబ్)కి కేంద్ర సం ఘలో సముచితమైన ప్రధాన పదవి ఇవ్వాలని టిఎన్జీవోస్ యూనియన్, హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు, యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు శుక్రవారం జరిగిన అత్యవసర సమావేశంలో తీర్మానించారు.

ప్రభుత్వ డెంటల్ కాలేజీ ఆస్పత్రి యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులుగా హరీష్, శ్యాంకుమార్



నవతెలంగాణ- సిటీ బ్యూరో

టీఎన్జీవో యూనియన్, హైదరాబాదు జిల్లా అధ్యక్షులు డా.ఎస్.ఎం.హుస్సేని (ముజీ బ్) ఆదేశాల మేరకు ప్రభుత్వ డెంటల్ కాలేజీ, ఆసుపత్రి యూనిట్ ఎలక్షన్ అధికారిగా కుర్రాడి శ్రీనివాస్, సహా ఎలక్షన్ అధికారిగా వైదీక్ శాస్త్ర ఆధ్వర్యంలో ప్రభుత్వ డెంటల్ కాలేజీ, ఆసుపత్రి యూనిట్ అధ్యక్షుడిగా కె .హరీష్, కార్యదర్శిగా ఏ.శ్యాంకుమార్, కోశాధికారిగా పిఎల్ బాలశశికాంత్, కార్యనిర్వాహక సభ్యులుగా ఎం.ఏ. ఖదీర్ ఏ.జోగేంద్రరావు, వై.రోహిత్ ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. వారికి ఎలక్షన్ ప్రొసీడింగ్ కాపీని శుక్రవారం అందజేశారు. నూతనంగా ఎన్నికైన ప్రభుత్వ డెంటల్ కాలేజీ, ఆసుపత్రి యూనిట్ సభ్యులు జిల్లా యూనియన్ అధ్యక్షులు డాక్టర్ ముజీబ్, కార్యదర్శి ఎస్.విక్రమ్ కుమార్, సహాధ్యక్షులు కె .ఆర్.రాజ్ కుమార్, సభ్యులు వరదరాజు, ఎలక్షన్ అధికారులను సన్మానించి జిల్లా సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొ న్నారు. డా.ము జీబ్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన యూని ట్ సభ్యులందరినీ ప్రత్యేకంగా అభినందిస్తూ, రానున్న రోజుల్లో బంగారు తెలంగాణ ఏర్పాటులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తొమ్మిదవ స్పోర్ట్స్, గేమ్స్‌లో ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
శనివారం | నవంబర్ 11 2023 | www.navatelangana.com

కంటోన్మెంట్ బీజేపీ అభ్యర్థిగా శ్రీ గణేష్ నామినేషన్

నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ బీజేపీ అభ్యర్థిగా శ్రీగణేష్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్ర మానికి బీజేపీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని అట్టహాసంగా శ్రీ గణేష్ ర్యాలీ బోర్డు కార్యాలయం వరకు చేరుకుని శ్రీ గణేష్ రిటర్నింగ్ ఆఫీసర్ మధుకర్ నాయక్‌కు తన నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో కంటోన్మెంట్‌లో బీజేపీ జెండా ఎగరవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. శ్రీగణేష్‌తో పాటు నామినేషన్‌కు బీజేపీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి

● మంచులక్ష్మీ

నవతెలంగాణ-బంజారాహిల్స్

అందరి జీవితాల్లో వెలుగులు నింపే ప్రయత్నంలో తను భాగస్వామి అవ్వడం ఆ ప్రయత్నం నిరంతరం కొనసాగించడమే లక్ష్యంగా పనిచేస్తానని మంచు లక్ష్మీ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఓ ప్రముఖ (ఎన్‌జిఓ) టీచ్ ఫర్ చేంజ్ చిన్నారులతో దీపావళి వేడుకలు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో సహ వ్యవస్థాపకులు అండ్ మేనేజింగ్ ట్రస్టీ, లక్ష్మి మంచు ప్రభు త్వ పాఠశాలలకు చెందిన 50 మంది ఉత్సాహభరితమైన పిల్లలతో ఆమె జరుపుకున్నారు. శుక్రవారం దంతే రశినీ పురస్కరించ కుని ఆమె నివాసంలో జరిగిన ఈ పండుగ కార్యక్రమం తెలంగాణాలోని నిరుపేద పిల్లలకు దీపావళి స్ఫూర్తిని ఆనందాన్ని కలి గించిందనీ టీచ్ ఫర్ చేంజ్ అనేది ప్రభుత్వ పాఠశాలల్లో విద్య నాణ్యతను మెరుగుపరచడంలో అంకితభావంతో కూడిన కృషికి గుర్తింపుగా వారి ప్రభావ వంతమైన కార్యకలా పాలు ఎంతో మంది పిల్లల జీవితాలలో ఈ దీపావళి వేళథీమ్ డెకర్‌తో అలంకరించారు. ఎల్లో ప్లానర్స్ డెకర్ కంపెనీ కళాత్మక నైపు ణ్యంతో దీనిని నిర్వహించింది. చిన్నారులు డ్యాన్స్, రోల్‌ప్లేతో సహాపలు సంస్కృ తి క కార్యక్రమాలు ఉత్సాహబరితంగా నిర్వహిం చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రెండు ఇండ్లు రెండు నగరాల మధ్య తరచుగా ప్ర యాణించే నాకు ఇది చాలా ప్రత్యేకమైన సంవ త్సరమని, నేను ఎంత బిజీగా వున్నప్పటికీ, మాటీచ్ ఫర్ చేంజ్ పిల్లలను కోసం నేను ఎల్లప్పుడూ సమయం కేటాయించుకుంటూనే వుంటాన న్నారు. బీద వర్గాలకు చెందిన పిల్లల జీవితాల్లో ఎలా మార్పు తీసుకురాగలరో చెప్ప డానికి ఇది ఒక స్ఫూర్తిదాయక ఉదాహరణగా పని చేస్తుందని తెలిపారు.



బీఆర్‌ఎస్‌లో భారీగా చేరికలు

● పద్మారావు గౌడ్ నేతృత్వంలో బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్న నోముల ప్రకాశ్‌రావు,

● సాదరంగా స్వాగతం పలికిన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎదురు దెబ్బ తగిలింది. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సికింద్రాబాద్‌లో రోడ్‌షో నిర్వహించి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ఉత్సాహ పరచేందుకు ప్రయత్నించి 24 గంటలు గడవక ముందే శుక్రవారం సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నేతలందరూ మూకుమ్మడిగా బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీని వీడిన వారిలో సీనియర్ నాయకుడు నోముల ప్రకాశ్‌రావుతో పాటు సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ ఏబ్లాక్ కమిటీ అధ్యక్షుడు జగదీశ్వర్, బీ బ్లాక్ కమిటి అధ్యక్షుడు ప్రవీణ్‌లాల్ కూడా ఉన్నారు. తొలుత డిప్యూటీ స్పీకర్, సికింద్రా బాద్ అభ్యర్థి తీగుల్ల పద్మారావుగౌడ్ కాంగ్రె స్ పార్టీ సీనియర్ నేత నోముల ప్రకాశ్ రావు ఆహ్వానం మేరకు శుక్రవారం ఉదయం సితాఫలమండీలో ఆయన నివాసంలో సికింద్రాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ డివిజన్ల అధ్య క్షులు, ఇతర ముఖ్యనేతలు సమావేశమయ్యారు. కాంగ్రెస్ పార్టీలో ఏకపక్ష విధా నాలు, అప్రజాస్వామిక పద్ధతులతో విసిగి పోయామని, కేసీఆర్ నాయకత్వంలో బీ ఆర్‌ఎస్‌ను బలపరచాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. సికింద్రాబాద్‌లో పద్మారావు గౌడ్ చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు, కార్యకర్తలతో సానిహిత్యం పలుఅంశాల పట్ల ఆసక్తిగా ఉన్నామని తెలిపారు. కేటీఆర్ సమక్షంలో వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వారిని తగిన రీతిలో ప్రోత్సహిస్తామని తెలిపారు. ఎన్నికల్లో పద్మారావు విజయానికి బేషరతుగా కృషి చేస్తామని నోముల ప్రకాశ్ రావు, జగదీశ్వర్, ప్రవీణ్ లాల్ తదితరులు పేర్కొన్నారు. వారిలో సందీప్, వెంకట్ సాయి కుమార్, అడ్వకేట్ సునీల్, జలంధర్, శ్రీశైలం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రశ్నించే హక్కు అందరికీ ఉంది

నవతెలంగాణ-బంజారాహిల్స్



ప్రశ్నించే హక్కు అందరికి ఉందనీ తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ నుంచి ప్రచార కార్యదర్శిగా ప్రముఖ నటుడు ములుకుంట్ల సాగర్ అన్నారు. శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సాగర్ మాట్లాడారు. తనపై నమ్మకం ఉంచిప్రచార కమిటీకి కార్య దర్శిగా నియమించినందుకు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కు, జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మెన్ నాదెండ్ల మనోహర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణలో పోటీ చేయ బోతున్న సాధనాల్లో మరో రెండు మూడు రోజుల్లో ప్రచారానికి సంబంధించి పలు కార్యక్రమాలు నిర్వహిస్తామని, ఆయా నియోజకవర్గాల్లో బీజేపీ నేతలు జనసేన నేతలని సమన్వయం చేసుకుంటూ ప్రచార నిర్వహిస్తామని తెలిపారు. ఎన్నికల్లో బీజేపీ జనసేన ఉమ్మడి మ్యా నిఫెస్టోగా బీసీ ముఖ్యమంత్రి నినాదంతో ముందుకు వెళ్తామని, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ వారాహి యాత్ర ఆంధ్రాలో కొనసాగుతుందని, తెలం గాణ ఎన్నికల్లో కూడా ఆయన ప్రచారం జరు గుతుందా లేదా అనేది మరో రెండు మూడు రోజుల్లో పార్టీ నేతలతో చర్చించిన తర్వాత ఆయా తేదీలను ప్రకటిస్తామన్నారు. తెలం గాణలో తమ పార్టీ ప్రాథమిక దశలో ఉందని ఈ దశలో తాము బీజేపీతో కలిసి పోటి చేస్తు న్నామని ఆయన అన్నారు. నియోజక వర్గంలో స్థానికంగా ఉన్న సమస్యలను ప్రశ్నిస్తామని, పెద్ద ఎత్తున యుతను జాగృతం చేస్తామని తెలిపారు.

అడ్డగుట్టలో ఆదం సంతోష్ కుమార్ పాదయాత్ర

నవతెలంగాణ-ఓయూ



రేవంత్‌రెడ్డి రాకతో కాంగ్రెస్‌లో నూతనోత్సాహం వచ్చిందని సికింద్రా బాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ అన్నారు. అడ్డగుట్ట డివిజన్‌లో ఆయన శుక్రవారం పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి రాకతో కాంగ్రెస్ పార్టీలో జోష్ పెరిగిందని, ఆదం సంతోష్ కుమార్ యాత్ర కు అడుగడుగునా ప్రజలు నీరాజనం పలుకు తున్నారన్నారని, ఆదం సంతోష్ కుమార్‌ను తప్పకుండా గెలిపించుకుంటామని అడ్డగుట్ట ప్రజలు హామీ ఇస్తున్నట్టు, ఈ సందర్భంగా ఆదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ రేవం త్‌రెడ్డి సికింద్రాబాద్ రాకతో నియోజకవర్గం లో రాజకీయ సమీకరణాలు మారాయని, తన గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేస్తున్నారన్నారు. సికింద్రాబాద్ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని తన గెలుపు ఖా యమని పేర్కొన్నారు. అడ్డగుట్టను సమస్యల గుట్టగా మార్చిన పద్మారావుకు ఓటు అడిగే హక్కు లేదని పేర్కొ న్నారు. తాను గెలిచాక నియోజకవర్గ రూపురేఖలు మర్చుతానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆదం ఉమాదేవి, ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర ఉపాధ్య క్షులు ఆదం శృజన్ , ఆదం ప్రేమ్, గంటా రాజు సాగర్, శాస్త్రి, అనిల్, శాఖీల్ ఖాన్, వహీద్, జాఫర్, నాగభూషణం పాల్గొన్నారు.

కొత్తపల్లి ఆనంద్ చక్రపాణిచారీ నామినేషన్ దాఖలు

నవతెలంగాణ-బంజారాహిల్స్



ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి ఎన్‌జేపీ (నేషనలిస్ట్ జన శక్తిపార్టీ) ఎమ్మెల్యే అభ్యర్థి సుంకోజు కొత్తపల్లి ఆనంద్ చక్రపాణిచారీ శుక్రవారం చివరి రోజు సందర్భంగా నామినే షన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయనతో పాటు ఎన్‌జేపీ సౌత్ ఇండియా కో ఆర్డినేటర్ కడియం సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ సలహా కమిటీ సభ్యుడిగా అనూప్ చక్రవర్తి

నవతెలంగాణ-బంజారాహిల్స్



టీటీడీ ఆలయ విభాగం,తిరుపతి ఎస్వీ దేవాలయాలైన జూబ్లీహిల్స్, కరీంనగర్, హిమాయత్ నగర్‌లో గల స్థానిక సలహా కమిటీలకు సభ్యుడిగా అనూప్ చక్రవర్తిని టీటీడీ ఆలయ నిర్వహణ అధికారులు శుక్రవారం నియమించారు. అలాగే జూబ్లీహిల్స్, హిమాయత్ నగర్‌లోని టీటీడీ దేవాలయాల మొత్తం అభివృద్ధిలో కరీంనగర్‌లో నిర్మిస్తున్న కొత్త ఆలయానికి సంబంధించిన పను లలో ఎల్ ఎసి ప్రెసిడెంట్లకు సహాయం అందించడంలో తన వంతుగా కృషి చేస్తానని తనకి ఈ పదవి ఇచ్చిన టీటీడీ ఆలయ నిర్వహణ అధికారులకు మంత్రి నిరంజన్,చైర్మెన్ కరుణాకర్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలియజేశారు.

నంద కిషోర్‌ను గెలిపిస్తాం

రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి

నవతెలంగాణ-ఓయూ

శాసనసభ ఎన్నికల్లో భాగంగా గోషామహల్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థిగా నంద కిషోర్ వ్యాస్ బిలాల్‌ని ప్రకటించిన నేపథ్యంలో శుక్రవారం నంద కిషోర్ వ్యాస్ బిలాల్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ గోషామహల్ ఇన్‌ఛార్జి మోతే శోభన్‌రెడ్డి, ఐటీ కార్పొరేషన్ చైర్మెన్ పాటిమీది జగన్మోహనరావు ఆధ్వర్యంలో గోషామహల్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు, బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తల సమక్షంలో నందకిషోర్ వ్యాస్ బిలాల్ నామి నేషన్ దాఖలు చేశారు. అనంతరం మోతేశోభన్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు పార్టీ నాయ కులు పార్టీ కార్యకర్తలు నియోజకవర్గ ప్రజలు నందకిషోర్ వ్యాస్ బిలాల్‌కి మద్దతుగా కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శోభన్‌రెడ్డి పిలుపుమేరకు తప్పకుండా నందకిషోర్ బిలాల్‌ని భారీ మెజార్టీతో గెలిపిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్య నిర్వక కార్యదర్శి నాను నాయక్. హైదరాబాద్ టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్. కార్మిక నాయకులు బీఆర్‌ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి

శనివారం | నవంబర్ 11, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల డిపాజిట్లు గల్లంతు చేస్తా



● మర్రి రాజశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-మల్కాజిగిరి

రానున్న అసెంబ్లీ ఎన్నికలలో మల్కాజిగిరిలో కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల డిపాజిట్లు గల్లంత చేస్తానని మల్కాజ్గిరి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం రాత్రి గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని వీణపాణి నగర్ లో కాలనీ సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజశేఖర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రామ్ యాదవ్‌తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మర్రి మాట్లాడుతూ మల్కాజిగిరిలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం అన్నారు. అన్ని వర్గాల ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి మల్కాజిగిరిని కానుకగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గణేష్ ప్రసాద్ నాయకులు పి.వి సత్యనారాయణ, మల్లేష్ యాదవ్, బైరు అనిల్ , లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గూటికి ప్రజా వైద్యశాల, వైద్యులు



● డాక్టర్. ధూళిపాళ్ల సాంబశివరావు రావు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఐడీపీఎల్ కాలనీ సమీపంలోని, సౌభాగ్య నగర్‌లో గల సౌజన్య హాస్పిటల్ అధినేత, ప్రముఖ సంఘ సేవకులు, రాజకీయ విశ్లేషకులు, ప్రజా వైద్యులు, డాక్టర్ ధూళిపాళ్ల సాంబశివరావు బీఆర్ఎస్ గూటికి చేరారు. గత 40 సంవత్సరాలుగా ఈ ప్రాంత పేద ప్రజలకు విశిష్టమైన వైద్య సేవలందిస్తు ఎంతోమంది మన్ననలు పొందిన గొప్ప దార్శనికుడు డాక్టర్ డి.సాంబశివరావు. సమైక్య రాష్ట్రంలోనూ, తెలంగాణ రాష్ట్రంలోనూ ఎన్నో రాజకీయ సత్సంబంధాలు ఉన్నపటికీ ఏ రాజకీయ పార్టీలోనూ చేరలేదు. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితుడై శుక్రవారం ప్రగతి భవన్‌లో ఐటీ మంత్రి కేటీఆర్ కార్యాలయంలో డాక్టర్ డి. సాంబశివరావు కేటీఆర్ సమక్షంలో ప్రభుత్వ శాసనమండలి విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్‌ల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు పార్టీ కండువా వేసి వారు పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ డి.సాంబశివరావు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి తాను అన్ని విధాలుగా విధేయుడిగా ఉంటానని జరగబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ విజయానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

బీఆర్ఎస్ గూటికి కాంగ్రెస్ నేత ఎండి. షాకీర్



● మంత్రి కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరిక

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు, సంఘ సేవకులు రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి గాంధీనగర్ ప్రాంతానికి చెందిన ఎండి. షాకీర్ బీఆర్ఎస్ గూటికి చేరారు. స్థానిక ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై అన్ని వర్గాల ప్రజలు బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి. షాకీర్ శుక్రవారం ప్రగతి భవన్‌లో ఐటీ మంత్రి కేటీఆర్ కార్యాలయంలో ఆయన సమక్షంలో, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, స్థానిక ఎమ్మెల్యే, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి కేపీ. వివేకానంద్‌ల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు ఎండి .షాకీర్‌కు పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎండి. షాకీర్ మాట్లాడుతూ గత కొన్నేండ్లుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీల కార్యకర్త స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్న కూడా పార్టీలో తనకు సరైన ప్రాధాన్యత లేకపోవడంతో పార్టీ వీడడం జరిగిందన్నారు. జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వివేక్ అన్న గెలుపుకు, బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కంకణబద్ధుడనై పనిచేస్తానని మంత్రి కేటీఆర్‌కు ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజులకు ఆయన హామీ ఇచ్చారు.

కాంగ్రెస్‌ని గెలిపిస్తే ధర్మాన్ని గెలిపించినట్టే



● కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్

నవతెలంగాణ-తెలంగాణ

కూకట్‌పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ హస్మత్ పేట్, దుబాయ్ గేట్ లలో డివిజన్ అధ్యక్షులు మల్లికార్జున్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ హజరయ్యారు. కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం, కంటెస్టెడ్ కార్పొరేటర్ దండుగుల యాదగిరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే సబ్బండ వర్గాలకు సముచిత స్థానం దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోయిందని, తొమ్మిదిన్నరేండ్లలో బీఆర్ఎస్ పాలనలో నోటిఫికేషన్లు వేయకపోవడంతో సుమారుగా నలభై లక్షల మంది యువత నిరుద్యోగులుగా మారారన్నారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే ధర్మాన్ని గెలిపించినట్టేనన్నా రు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాళ్లు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ, మహిళా నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి



● ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణతో కలిసి, కూకట్ పల్లి డివిజన్‌లోని మైత్రి నగర్, ఏబీవీ పురం దయార్ గూడ మొదలగు ప్రాంతాల్లో కాలనీల అసోసియేషన్ సభ్యులతో ఆత్మీయ సమ్మేళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహాయ సహకారాలతో కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని దాదాపు 9 వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసుకున్నామన్నారు. మంచినీటి కొరత లేకుండా రోడ్లు, డ్రయినేజీలు వంటి మౌలిక సదుపాయాలకు లోటు లేకుండా, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్నామని ,సంక్షేమ పథకాలు కూడా ప్రతి ఇంటికి వెళుతున్నాయని తెలిపారు. ఇందులో భాగంగానే కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ వంటి పథకాలతో ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారని అన్నారు. ప్రజలు అంతటినీ గమనించి అభివృద్ధికే మళ్లీ పట్టం కట్టాలని ముఖ్యమంత్రి కేసీఆర్ వస్తేనే తెలంగాణ రాష్ట్రం ముందుకు వెళుతుందని, అది మన కళ్ళ ముందు కనబడుతుందని తెలిపారు. పదేండ్ల కాలంలో శాంతి భద్రతలు విషయంలో తెలంగాణ రాష్ట్రం ముందు వరుసలో ఉందని అన్నారు. దీన్ని కాపాడుకోవాలంటే ఈ కారు గుర్తుకు ఓటు వేసి ముందుకు వెళ్లాలని కోరారు.

ఇందిరమ్మ రాజ్యం కోసం సైనికుడిలా పనిచేయాలి



● ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

నవతెలంగాణ-మల్కాజిగిరి

ఇందిరమ్మ రాజ్యం కొరకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ముస్లిం బస్తీ, రాజీవ్ గాంధీ ఏరియాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కాలని నివాసులతో సమావేశం ఏర్పాటు చేశారు. రానున్న ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో 6 పథకాలను వివరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సంపత్ గౌడ్ బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, సతిష్ కుమార్, గౌస్ బాయ్, సయ్యద్ బాబు, ముస్తఫా, సలీం, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరిలో గెలిచేది బీఆర్ఎస్ : కార్పొరేటర్



నవతెలంగాణ-మల్కాజిగిరి

మల్కాజిగిరిలో బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రామ్ యాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆమె పార్టీ శ్రేణులతో కలిసి గౌతమ్ నగర్ మల్లికార్జున నగర్ రామాంజనేయ నగర్ ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్నికల మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. రాజశేఖర్ రెడ్డి గెలుపు ఖాయమని పేర్కొన్నారు.

వివేకానంద్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం

● బి.ఆర్.టీ.యు అనుబంధ సంఘాల నాయకులు

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



శుక్రవారం చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ బి.ఆర్.టీ.యు అధ్యక్షులు ఇస్మాయిల్ , జనరల్ సెక్రటరీ సత్యం ప్రసాద్ ఆధ్వర్యంలో బి.ఆర్.టీ.యు అనుబంధ సంఘాల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా బి.ఆర్.టీ.యు రాష్ట్ర అధ్యక్షులు రామ్ బాబు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే పేదలకు, కార్మికులకు అన్ని సదుపాయాలు కల్పిస్తుంన్నదన్నారు. విద్య, ఆరోగ్యం పేదవారికి దగ్గర చేసిందని, పేద పిల్లలకు అల్పాహారం ప్రభుత్వ స్కూల్లో ఏర్పాటు చేయటం, ఎన్నో సంక్షేమ పథకాలు కేసీఆర్ అమలు చేశారని అన్నారు. ఎమ్మెల్యే కేపీ వివేకానంద కార్మికుల క్షేమం కోరే వ్యక్తి అని, కార్మికులకు ఎల్ ఓ సి, సీఎం రిలీఫ్ ఫండ్ లు కార్యకర్తల కుటుంబాలకు అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.టీ.యు మేడ్చల్ జిల్లా ప్రెసిడెంట్ ప్రభాకర్, జనరల్ సెక్రెటరీ ప్రదీప్ సింగ్, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ మన్నె గోపాల్, రాజు, ఖదీర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమమే లక్ష్యం

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్/దుండిగల్

నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమమే తమ లక్ష్యమని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వివిధ కాలనీ, బస్తీలకు చెందిన సంక్షేమ సంఘం సభ్యులు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్‌ని వారి నివాసం వద్ద కార్యాలయంలో కలిశారు. తమ కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించినందుకు అలాగే అర్హులైన తమ కాలనీ బస్తీ వాసులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని, వివిధ శుభకార్యాలకు రావలసిందిగా ఎమ్మెల్యేకి వినతి పత్రాలు ఆహ్వాన పత్రికలు అందజేశారు.

సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

సీఎం కేసీఆర్ అమలు పరిచిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని కూకట్‌పల్లి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం అల్లాపూర్ డివిజన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సబియా గౌసోద్దీన్, మేడ్చల్ జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ గౌసుద్దీన్‌ల ఆధ్వర్యంలో అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పర్వత నగర్, జనప్రియ నగర్‌కు చెందిన పలువురు బీజేపీ పార్టీ నాయకులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన పార్టీ కండువాలను కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమాలకు ఆకర్షితులై పలువురు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు లింగాల ఐలయ్య, కోఆర్డినేటర్ వీరరెడ్డి, జాహెద్ షరీఫ్ బాబా, రాజు రజక, గంగపుత్ర శంకర్, శ్రీనివాస్ యాదవ్, నితిన్, బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలు అమలు



- రాజసభ సభ్యులు, అల్ ఇండియా మైనార్టీ అధ్యక్షులు ఇమ్రాన్ ప్రతాప్ గుర్హా

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మొదట ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయనున్నారని రాజసభ సభ్యులు, అల్ ఇండియా మైనార్టీ అధ్యక్షులు ఇమ్రాన్ ప్రతాప్ గుర్హా అన్నారు. శుక్రవారం కూకట్‌పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ మోతినగర్‌లో మైనార్టీ ఆత్మీయ సమ్మేళన ఆశీర్వాద సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయనతో పాటు కర్ణాటక రాష్ట్ర బెంగళూరు శివాజీ నగర్ ఎమ్మెల్యే రీవాజ్ అర్షిద్‌లు ముఖ్య అతిథులు హజరయ్యా రు. అనంతరం స్థానిక కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్ ఆధ్వర్యంలో 200 మంది బీఆర్ఎస్ నాయకులు వారి సమక్షంలో స్వచ్ఛందంగా కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ గుర్హా మాట్లాడుతూ రాహుల్ గాంధీ కాశ్మీర్ నుండి కన్యాకుమారివరకు జోడో యాత్ర చేసి , ఇందిరాగాంధీ తరహా మనువడు రాహుల్ గాంధీ ప్రజల కష్టాలను తెలుసుకొన్నారన్నారు. బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే బీజేపీకీ ఓటు వేసినట్టేనని, దొందు దొందే కేసీఆర్ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారన్నారు. మైనార్టీ సోదరులందరు గమనించి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్‌కు ఓటు వేసి గెలిపించుకోవాలన్నారు. కర్ణాటక ఎమ్మెల్యే అర్షిద్ మాట్లాడుతూ సోనియాగాంధీ అందించిన ఈ ఆరు గ్యారెంటీ పథకాలు అన్ని మా కర్ణాటక రాష్ట్రములో అమలు అయినాయన్నారు. ఇక్కడ కూడ తప్పకుండ అమలు అవుతాయి కాబట్టి త్యాగల ప్రభుత్వం అంటే ఏ పార్టీ అయినా ఉందా అంటే అది ఒక్క కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ కాలనీ మైనార్టీ అధ్యక్షులు యూత్ నాయకులు మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని 20వ డివిజన్ కార్పొరేటర్ బాలాజీ నాయక్‌తో తన పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం జానపద గాయకుడు డా.ఎస్ వి నాయక్ కలిశాడు. ఈ సందర్భంగా మేయర్ వారికి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చంద్రగిరి సతీష్, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-దుండిగల్



15శాతం మార్కెట్ వాటాను సాధించిన సోనాలికా

నవతెలంగాణ-సిటీబ్యూరో

సోనాలికా అత్యధిక వైటిడి (ఏప్రిల్-అక్టోబర్ 23) మొత్తం మార్కెట్ వాటాను 15 సాధించింది. ప్రముఖ ప్లేయర్లలో దేశీయ అమ్మకాల వద్ధిని నమోదు చేసిన ఏకైక బ్రాండ్‌గా నిలిచింది. టాప్ మార్కెట్ షేర్ గెయినర్స్‌లో ఒకటిగా నిలిచింది. దేశీయ పరిశ్రమలో ప్రముఖ పని తీరును కనబరిచింది. ఈ అసాధారణ విజయంలో అక్టోబర్ 23లో రికార్డు స్థాయిలో 18,002 ట్రాక్టర్ అమ్మకాలు నమోదయ్యాయి. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ రామన్ మిట్టల్ మాట్లాడుతూ 'దేశీయంగా, మొత్తంగా మార్కెట్ వాటా లాభాలతో మా వైటిడి (ఏప్రిల్ -అక్టోబర్'23) మొత్తం మార్కెట్ వాటా 15శాతం సాధించినందుకు మేం సంతోషిస్తున్నాం. ప్రముఖ కంపెనీల్లో దేశీయ అమ్మకాల్లో వద్ధిని నమోదు చేసిన ఏకైక బ్రాండ్‌గా మేం గర్విస్తున్నాం. పండుగ డిమాండ్‌ను దష్టిలో ఉంచుకుని, మేం ఇప్పటికే కొన్ని నెలలుగా సిద్ధం చేయడం ప్రారంభించాం. మా ప్రొడక్ట్ అండ్ సేల్స్ టీంలు, డీలర్ భాగస్వాముల మధ్య వ్యూహాలను సమీకరించాం. సకాలంలో ట్రాక్టర్ డెలివరీ కోసం రాష్ట్రాల్లో రైతులు ఇష్టపడే నమూనాలను అందుబాటులో ఉంచాం. ఈ ఏడాది పొడిగించిన పండుగ సీజన్ కావడంతో మా హెవీ డ్యూటీ ట్రాక్టర్లు ముందుకు సాగే రైతులకు ఉత్సాహభరితమైన సమయాలను అందిస్తాయని మేం నిర్ధారిస్తాం' అని తెలిపారు.

వరేణ్యం 23' పేరుతో వీకా ఫ్యాషన్ షో

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ అరవింద్ ఆంపుల ఆధ్వర్యంలో వరేణ్యం 23' పేరుతో వీకా ఫ్యాషన్ షో నగరం గొప్ప వారసత్వాన్ని ప్రతిబింబించే షో. సాంప్రదాయ హైదరాబాదీ సంస్కతి మంత్రముగ్ధులను చేసిన మొఘల్ వాస్తుశిల్పం యొక్క కలెక్షన్స్‌తో ఈ దీపావళి కొత్త డిజైన్ కలెక్షన్స్‌తో ప్రఖ్యాత డిజైనర్లు అరవింద్ అంబుల, సాక్షి భాటి, గసగసాల సాల్ట్, ఆకాష్ రాజ్‌పుత్ డిజైనర్స్ అద్భుతమైన కలెక్షన్స్‌తో అత్యంత అద్భుతమైన రీతిలో ఫ్యాషన్ షో ప్రదర్శించారు. అరవింద్ అంబుల నిర్వహించిన దీపావళి న్యూ డిజైన్ కలెక్షన్స్ లో మోడల్స్ వావ్ అనిపించారు. ఫ్యాషన్ డిజైనర్ అరవింద్ ఆంపులా మరో అద్భుతమైన కలెక్షన్స్ వీకా సాంప్రదాయ, ఆధునిక దుస్తులు కలయిక. మా తాజా సేకరణ విలాసవంతమైన, ప్రత్యేకమైన, వినూత్నమైన మార్గాన్ని అందిస్తుంది. లేబుల్ సిల్హౌట్, డిజైన్, కలర్ కాంబినేషన్‌లు, స్టైలింగ్ పరంగా భారతీయ దుస్తులు, సాంప్రదాయ సొబగులను బ్యాలెన్స్ చేయడం, ఆవిష్కరించడం ద్వారా క్లాస్సి, ప్రత్యేకమైన, టైమ్‌లెస్ ఫ్యాషన్ దుస్తులను సష్టించే చక్కటి కళను జరుపుకుంటుంది. తాజా సేకరణలు సహజంగా రంగులు వేసిన, చేతితో నేసిన వస్త్రాలపై చక్కగా అలంకరించబడిన క్లిష్టమైన చేతి ఎంబ్రాయిడరీని కూడా వర్ణిస్తాయి.



కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని ముస్లింలను కలిసిన శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గృహకల్పలో కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కొలను హనుమంత్ రెడ్డికి, కాంగ్రెస్ అది నాయకుడు కొలను శ్రీనివాస్ రెడ్డి మద్దతుగా నిలిచాడు. ప్రచారంలో భాగ ముగా శుక్రవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ రాజీవ్ గృహకల్పలోని మైనారిటీ సోదర సోదరీ మణులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేశారు. అందరి మద్దతు హనుమంత్ రెడ్డికీ ఇవ్వమని, హస్తం గుర్తు పైన తమ ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించుకుం దామని శ్రీనివాస్ రెడ్డి కోరారు. ప్రచారంలో ప్రవీణ్ రెడ్డి, ప్రేమ్ కుమార్, మధుసూదన్ రెడ్డి, లక్ష్మణ్ చారి, లక్ష్మారెడ్డి, మహిపాల్, సత్తిరెడ్డి, గౌస్, మోహిజ్ ఉద్దీన్, మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని, పర్వత నగర్, జనప్రియ నగర్‌కు చెందిన పలువురు బీజేపీ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి ఎమ్మెల్యే మాధవరం కృష్ణ రావు సమక్షంలో కార్పొరేటర్ సబిహ గౌసుద్దీన్, మేడ్చల్ జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ గౌసుద్దీన్ ఆధ్వర్యంలో భారీ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎమ్మెల్యే మాధవరం కృష్ణరావుని భారీ మెజారిటీతో గెలిపించి హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు లింగాల ఐలయ్య, కోఆర్డినేటర్ వీరరెడ్డి, జాహెద్ షరీఫ్ బాబా, రాజు రజక, గంగపుత్ర శంకర్, శ్రీనివాస్ యాదవ్, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-బాలానగర్



కూకట్‌పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్‌పల్లి 119 డివిజన్ పరిధిలో శుక్రవారం అంజయ్య నగర్‌లో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పాదయాత్ర నిర్వహించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కృష్ణారావు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో అన్ని రంగాలలో అభివృద్ధి చేశామన్నారు. ఓల్డ్ బోయినపల్లి డివిజన్ పరిధిలో ఆయా బస్తీలు కాలనీలలో ఇంటింటికి తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న అభివృద్ధిని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణ రావు మరోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నరేందర్ గౌడ్, మక్కల నర్సింగరావు, మక్కల బలరాం, ఏనుగుల తిరుపతి, ఇర్ఫాన్ భాయ్, మహిళ నాయకురాలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం



నవతెలంగాణ-కీసర

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాగారం మున్సిపాలిటీ లోని వివిధ కాలనీలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున్న కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి పాలనకు చరమగీతం పడాలంటే కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించాలన్నారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్‌ను ఆదరించాలన్నారు. ఈనెల నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
శనివారం | నవంబర్ 11, 2023 | www.navatelangana.com

వజ్రేష్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి



- మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి
- ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు అశోక్‌రెడ్డి బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-శామీర్‌పేట

మేడ్చల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్ యాదవ్‌ను ఆశీర్వదించి కాంగ్రెస్‌ను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి మేడ్చల్ నియోజకవర్గ ఓటర్లను కోరారు. ఉమ్మడి శామీర్‌పేట మండలం బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయి. శుక్రవారం శామీర్‌పేట మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు, మజీద్ పూర్ ఎంపీటీసీ సరసం అశోక్‌రెడ్డి, మజీద్ పూర్ 3వ వార్డు సభ్యులు బాబు ముదిరాజ్, 5వ వార్డు సభ్యులు వల్లపు ఉషారాణి మహేష్, బీఆర్ఎస్ గ్రామ యూత్ అధ్యక్షుడు వినోద్ గౌడ్, నాయకులు గిర్మాపురం ఉపేందర్ గౌడ్, మహేష్ ముదిరాజ్ బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి సుధీర్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యాష్కీ శంకర్ గౌడ్, సీనియర్ నాయకులు మహేందర్ యాదవ్, కృష్ణారెడ్డి, నేమూరి విష్ణువర్ధన్ గౌడ్ ఉన్నారు.

మంత్రి మల్లారెడ్డి పెద్ద కబ్జా కోరు



- కాంగ్రెస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్ యాదవ్

నవతెలంగాణ- మేడ్చల్

మంత్రి మల్లారెడ్డి పెద్ద కబ్జాకోరని ఓటు అనే ఆయుధంతో గుణపాఠం చెప్పాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ ఓటర్లకు పిలుపునిచ్చారు. మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు, గోసాయిగూడ, రావల్ కోల్, సోమారం, ఎల్లంపేట్, రాజబొల్లారం, రాజబొల్లారం తాండ, డబిల్‌పూర్, నూతన్ కల్, మైసిరెడ్డిపల్లి, కోనాయిపల్లి తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో మార్పు రావాలంటే.. కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు. నిర్వీరామంగా గడప గడపకూ కాంగ్రెస్ కార్యక్రమం చేపడుతున్నామని వెల్లడించారు. మేడ్చల్ నియోజకవర్గాన్ని కేసీఆర్ గాలికి వదిలేశారని ఆరోపించారు. మంత్రి మల్లారెడ్డి శంకుస్థాపనలకే పరిమితం అయ్యాడని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలు 100శాతం అమలు చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్, ఆర్.మల్లారెడ్డి, శ్రవణ్ ముదిరాజ్, మండల అధ్యక్షుడు రమణ రెడ్డి, అమరేందర్‌లరెడ్డి, కౌన్సిలర్ చాపరాజు, మాజీ అధ్యక్షుడు వరదారెడ్డి, సర్పంచ్ మేకల వెన్నెల రామకృష్ణుడు, ఎంపీటీసీ కుమార్ యాదవ్, యూత్ అధ్యక్షుడు నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

యాదవ సంఘం మండల అధ్యక్షుడిగా రాము యాదవ్



నవతెలంగాణ-మేడ్చల్

యాదవ సంఘం మండల అధ్యక్షుడిగా ఉనిగొర్ల రాముయాదవ్ ఎన్నికయ్యారు. శుక్రవారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో నిర్వహించి యాదవ సంఘం సమావేశంలో ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా మఠం మల్లేష్ యాదవ్, జనరల్ సెక్రటరీ ఉనిగొర్ల సురేష్ యాదవ్, జాయింట్ సెక్రటరీ ఎం.బాలరాజు యాదవ్, క్యాషియర్‌గా ముద్రగణం సంపత్ యాదవ్, సభ్యులుగా పెంజర్ల సురేష్ యాదవ్, ఉనిగొర్ల నందు యాదవ్ ను సంఘం సభ్యులు ఎన్నికయ్యారు. అనంతరం నూతన అధ్యక్షుడు రాము యాదవ్ మాట్లాడుతూ.. యాదవులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మొద్దు



- శామీర్‌పేట జెడ్పీటీసీ మహంకాళి అనితలాలి

నవతెలంగాణ-శామీర్‌పేట

కాంగ్రెస్ నాయకులు మాయమాటలు చెప్పి ఆగం చేస్తారని వారి మాటలు నమ్మి మోసపోవద్దని శామీర్‌పేట జడ్పీటీసీ మహంకాళి అనిత లాలి అన్నారు. ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా మండలంలోని అలియాబాద్ గ్రామంలో శుక్రవారం స్థానిక సర్పంచ్ గురక కుమార్ యాదవ్‌తో కలిసి గడపగడకూ తిరిగి బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి చామకూర మల్లారెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ... కాంగ్రెస్‌ను నమ్మితే కష్టాలు కోరి తెచ్చుకున్నట్టేనని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌ను గెలిపించి తెలంగాణ అభివృద్ధికి దోహదపడాలని సూచించారు. కార్యక్రమంలో ముద్దం మధుసూదన్ రెడ్డి, బోయిని రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల పరిశీలకులకు కలెక్టర్ స్వాగతం



ఎన్నికల పరిశీలకులకు మొక్కలతో స్వాగతం పలుకుతున్న కలెక్టర్

నవతెలంగాణ-సిటీబ్యూరో

కేంద్ర ఎన్నికల సంఘం జిల్లా అసెంబ్లీ ఎన్నికల కోసం నియమించిన కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు శుక్రవారం జిల్లాకు చేరుకున్నారు. వారికి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ స్వాగతం పలికారు. కుత్బుల్లాపూర్ (45), కూకట్‌పల్లి (46) నియోజకవర్గాల జనరల్ అబ్జర్వర్ అమన్ మిట్టల్, మేడ్చల్ (43) నియోజకవర్గాల జనరల్ అబ్జర్వర్ ఎస్.కె.జైన్, నేహా యాదవ్, మేడ్చల్ (43), మల్కాజిగిరి (44), కుత్బుల్లాపూర్ (45), కూకట్‌పల్లి (46), ఉప్పల్ (47) నియోజక వర్గాలకు.పోలీస్ జనరల్ అబ్జర్వర్స్‌కు కలెక్టరేట్‌లో పుష్పగుచ్చాలు అందించి జిల్లా కలెక్టర్ గౌతమ్ స్వాగతం పలికారు. అనంతరం జిల్లాలో ఎన్నికల నిర్వహణ తీరుతెన్నుల గురించి కలెక్టర్ కేంద్ర పరిశీలకులకు క్లుప్తంగా వివరించారు. జిల్లా ఎన్నికల యంత్రాంగం ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహణ కోసం చేపడుతున్న కార్యకలాపాల గురించి తెలిపారు.

ఆదరించండి..సేవకుడిగా పనిచేస్తా



బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-ఉప్పల్

వచ్చే ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపిస్తే సేవకుడిగా పనిచేస్తానని బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గత నెల రోజులుగా కంటిమీద కునుకు లేకుండా, గెలుపే లక్ష్యంగా, అన్ని డివిజన్లలో ప్రచారం చేస్తూ ప్రజల మద్దతు కూడగట్టుకుంటూ మెరుపు వేగంతో దూసుకుపోతున్న బండారి లక్ష్మారెడ్డి శుక్రవారం ఉప్పల్ డివిజన్, సరస్వతీ నగర్, రాజు నగర్, సూర్యనగర్, లక్ష్మారెడ్డి కాలనీ, హనుమసాయి కాలనీ, విజయపురి కాలనీల ప్రజలందరినీ ఆత్మీయంగా కలుస్తూ, వారి సమస్యలు తెలుసుకున్నారు. గెలిచిన వెంటనే పరిష్కరిస్తానని ప్రజలకు హామీలిస్తూ ముందుకు సాగారు. మ్యానిఫెస్టోను చిరు వ్యాపారుకు, ప్రజలకు వివరించారు. ఈ ప్రచారంలో ఉప్పల్ డివిజన్ ప్రజలు లక్ష్మారెడ్డిపై గులాబీ పూలు జల్లుతూ, పూలదండలు వేస్తూ, శాలువాలతో సత్కరిస్తూ, మహిళలు మంగళ హారతులిస్తూ, కేటీఆర్, బీఎల్ఆర్, ప్లకార్డుల ప్రదర్శనలతో ఘనంగా స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఓట్ల కోసమే ప్రకటించిన అమలు కాని ఆరు హామీలను తెలంగాణ ప్రజలు నమ్మబోరని తెలిపారు. సంక్షేమ పథకాలతో పేద ప్రజలకు కొండంత అండగా నిలిచిన కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేస్తామని, కారు గుర్తుకు ఓటు వేసి బండారి లక్ష్మారెడ్డి భారీ మెజారిటీతో గెలిపిస్తామని ఉప్పల్ డివిజన్ ప్రజలు తమ సంపూర్ణ మద్దతు తెలిపారు.

బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించాలి



- ఉప్పల్ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి

నవతెలంగాణ-ఉప్పల్

ప్రజలకు బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను వివరించాలని ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చిల్కానగర్ డివిజన్, స్వాగత్ కన్వెన్షన్‌లో బూత్ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశానికి నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్‌తో కలిసి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రావుల శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. క్లస్టర్ ఇన్‌చార్జిలు, బూత్ స్థాయిలో కార్యకర్తలు ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించాలన్నారు. పదేండ్లలో కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించాలన్నారు. ఎలా సమన్వయంతో పని చేసి బూత్ స్థాయిలో అత్యధిక మెజారిటీ సాధించాలి అనే అంశాల మీద సుదీర్ఘ చర్చ కొనసాగించారు. కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అయితేనే రాబోయే ఐదేళ్లలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనే అంశాన్ని ఓటర్లకు బలంగా చేరేలా వివరించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు పల్లె నర్సింగ్ రావు, గోపు సదానంద్, నెర్వం భాస్కర్,పాలే రాజకుమార్ గౌడ్,జగదీష్, పిట్టల నరేష్,కొండల్ రెడ్డి, జాలి మోహన్, వీబీ నర్సిమ, మధుసూదన్ రెడ్డి, కోలా రవి,రవీందర్ రెడ్డి, కొంపలి రవీందర్, సుభద్ర ఇతర సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

8

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మేడ్చల్-ఉప్పల్

శనివారం | నవంబర్ 11, 2023 | www.navatelangana.com

బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని పన్నాల దేవేందర్ రెడ్డి ప్రచారం



నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నెహ్రూనగర్, అశోక్ నగర్, మర్రిగూడ కాలనీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారుగుర్తుకు ఓటేసి బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. స్థానిక కాలనీల్లో చేసిన అభివృద్ధిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన భవన నిర్మాణ సంఘం సభ్యులు



నవతెలంగాణ-కాప్రా

మల్లాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపు కోసం తమవంతుగా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు నాగేశ్వరరావు, సుధాకర్, వీరయ్య, రమేష్, చలపతి, అంజయ్య పాల్గొన్నారు.

దేవర బాలాజీ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే సహించబోం : ఆలయ చైర్మెన్



నవతెలంగాణ-ఘట్కేసర్

దేవర బాలాజీ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదని, కూల్చివేతలు చేపడతామని వెంకటాపూర్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మెన్ ఉదారి వేణుగోపాల్ ముదిరాజ్ హెచ్చరించారు. ఘట్‌కేసర్‌లోని బాలాజీ నగర్‌లో దేవస్థాన భూమిలో పలుచోట్ల (రత్నాకర్, చంద్రయ్య, ఖలీల్) నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను చైర్మెన్ ఉదారి వేణుగోపాల్ ముదిరాజ్, శుక్రవారం దేవస్థాన డైరెక్టర్లు కందుల నవీన్ కుమార్ ముదిరాజ్, నీరుడు లింగం ముదిరాజ్, నీరుడి శంకర్ ముదిరాజ్, కట్టా శేఖర్, మాజీ వార్డు సభ్యుడు నీరుడు సుధాకర్‌తో కలిసి పరిశీలించి నిర్మాణ పనులను నిలుపుదల చేశారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ..దేవర బాలాజీ భూమిలో ఎవరూ నిర్మాణాలు చేపట్టరాదని తెలిపారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కూల్చివేతలకు వెనుకాడేది లేదన్నారు. మిగతా చోట్ల చేపట్టిన పనులను సైతం తక్షణమే నిలిపివేయాలని హెచ్చరించారు. తమ నుంచి కొందరు వ్యక్తులు డబ్బు తీసుకున్నారని నిర్మాణదారులు తన దృష్టికి తీసుకువచ్చారని వాటిపై పూర్తిస్థాయిలో విచారణ చేయిస్తానని ఆలయ చైర్మెన్ చెప్పారు. మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర బాలాజీ ఈవోతో మాట్లాడాలని తనతో నిర్మాణదారులు అనడం విడ్డూరంగా ఉందన్నారు. మధ్యవర్తులు దేవర బాలాజీ భూములను ప్లాట్లుగా చేసి అమాయక ప్రజలకు విక్రయిస్తున్నారని, కొనుగోలు చేసే మోసపోవద్దన్నారు. కొద్దిరోజుల్లోనే నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

రాష్ట్రంలో మార్పు రావాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యం



నవతెలంగాణ-కీసర

రాష్ట్రంలో మార్పు రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ అన్నారు. కీసర మండలం దమ్మాయిగూడ మాజీ ఎంపీటీసీలు డొంకని భాస్కర్ గౌడ్, ఝాన్సీతో పాటు పలువురు కాంగ్రెస్‌లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి సుధీర్‌రెడ్డి హ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనన్నారు. మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో దమ్మాయి గూడ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు రామారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ సామల శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ సరిత తదితరులు పాల్గొన్నారు.

అవినీతి బీఆర్ఎస్, మతోన్మాద బీజేపీలను ఓడించాలి

▸ సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎన్. బాల మల్లేష్



నవతెలంగాణ-కాప్రా

అవినీతి బీఆర్ఎస్, మతోన్మాద బీజేపీలను వచ్చే ఎన్నికల్లో ఓడించాలని, కాంగ్రెస్ ను గెలిపించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎన్. బాలమల్లేష్ పేర్కొన్నారు. శుక్రవారం ఈసీఐఎల్ లోని నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో మేడ్చల్ జిల్లా సీపీఐ కౌన్సిల్ సమావేశాన్ని ఎస్. శంకర్‌రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో బాల మల్లేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలు పర్చడంలో విఫలమైందని విమర్శించారు. పేదలకు రెండు పడకల ఇండ్ల స్థలాలు ఇవ్వడంలో విఫలమైందన్నారు. దళిత బంధు, బీసీబంధు ఇస్తామని చెప్పి వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించ లేదని తెలిపారు. మరోపక్క బీజేపీ దేశంలో మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ దేశంలో ఘర్షణలు సృష్టిస్తుందని మండిపడ్డారు. దేశంలో కుల గణనను చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో, దేశంలో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న బీఆర్ఎస్, బీజేపీలను ఓడించాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి డి.జి. సాయిలు గౌడ్, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యూసఫ్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్, హరినాథ్ రావు, కిషన్, లక్ష్మీ, వెంకట్ రెడ్డి, స్వామి,కె. ధర్మేంద్ర, డీహెచ్ పీఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఏసురత్నం, జిల్లా కౌన్సిల్ సభ్యులురామ్ నారాయణ, కె. జయచంద్ర, ఈశ్వర్, లక్ష్మీనారాయణ, నర్సింహా, ప్రమీల, మాధవి, యాదయ్య, కృష్ణ, బాలరాజు, టి.సత్య ప్రసాద్, సహదేవ్, శ్రీనివాస్, యాదగిరి, జంగయ్య, స్వరూప, నరేంద్ర ప్రసాద్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీపీ బ్రౌన్ 225 జయంతి



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో తెలుగు భాషకు ఎనలేని సేవ చేసిన సీపీ బ్రౌన్ 225వ జయంతిని కమలానగర్ ఆఫీసులో గొడుగు యాదగిరిరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఈసీఐఎల్‌లో రిటైర్డ్ ఏజీఎం నాగయ్య, సామాజిక ఉద్యమ నాయకులు జయరాజు బ్రౌన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాగయ్య మాట్లాడుతూ.. సీపీ బ్రౌన్ నవంబర్ 10వ తేదీన కలకత్తాలో జన్మించారని చెప్పారు. ఆయన బ్రిటిషు వాడు అయినా భారతీయ భాషల పట్ల ఎనలేని మక్కువ కలిగి ఉన్నారని తెలిపారు. తెలుగు భాష మాధుర్యాన్ని, అందులో వేమన పద్యాలను ప్రజానీకానికి అందుబాటులోకి తీసుకువచ్చిన గొప్ప మనిషిని అని కొనియాడారు. కడప జిల్లాకు కలెక్టర్‌గా ఉన్నప్పుడు పాటలు, పద్యాలు, వేమన గీతాలు రావడంతో వాటిని సేకరించి ప్రజల్లోకి తీసుకొచ్చారని చెప్పారు. సామాజిక ఉద్యమ నేత ప్రసాద్‌బాబు మాట్లాడుతూ ఆనాడు బ్రాహ్మణ ఆధిక్య సమాజం వేమనను త్రిణీకరిస్తే, సీపీ బ్రౌన్ ప్రజల భాషలో ప్రజలకు అందుబాటులోకి తెచ్చారని తెలిపారు. యాదగిరిరావు మాట్లాడుతూ సీపీ బ్రౌన్ తెలుగు ఉన్నంతవరకు ఆయన కీర్తి నిలిచి ఉంటుందని చెప్పారు. అనంతరం సబికులందరూ సి పి బ్రౌన్ చిత్రపటానికి పూలను అర్పించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కేకే ఉన్నికృష్ణన్, ఎన్ శ్రీనివాస్, గౌసియా, శోభ, సబిత, ప్రసాద్ బాబు, నాగయ్య, జయరాజ్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

జోరుగా ఇంటింటికీ కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్‌లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. శుక్రవారం మీర్‌పేట్ హెచ్ బీ కాలనీలోని జామా మసీదు పెద్దలను కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి కలిసి తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ ప్రకటించిన మైనార్టీ డిక్లరేషన్ వివరా లను వారికి వివరించారు. తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

కాంగ్రెస్‌లో చేరిన ఉప సర్పంచ్ నరేష్



నవతెలంగాణ-ఘట్కేసర్

మండల పరిధిలోని మర్రిపల్లిగూడకు చెందిన ఉపసర్పంచ్ మాయ నరేష్ తన అనుచరులతో బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. శుక్రవారం వారికి మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కాంగ్రెస్ కండువా పార్టీ ఆహ్వానించారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉంటారని తెలిపారు. కాంగ్రెష్ హయాంలోనే దేశంలోనే అనేక ప్రాజెక్టులు నిర్మించారని తెలిపారు. అవి ఇప్పటకీ చెక్కు చెదరలేదన్నారు. 80 వేల పుస్తకాలు చదివిన సీఎం కేసీఆర్ లక్ష కోట్ల రూపాయాలను గోదావరిలో పోశారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్‌కు ఓటమి తప్పదని జోష్యం చెప్పారు. భూ కబ్జాదారుడు మల్లారెడ్డిని మేడ్చల్ నుంచి తరిమికొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తోటకూర వజ్రేష్ యాదవను అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. నరేష్‌తో పాటు శ్రీశైలం, బాలకృష్ణ, శివ, ప్రవీణ్, నవీన్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాఅధ్యక్షుడు రాజేష్, నాయకులు కుమార్, రమేష్, అశోక్ గౌడ్, అమర్, మెట్టు నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల కోసం ప్రత్యేక రక్షణా చట్టాన్ని తెస్తాం



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాజస్థాన్ తరహాలో న్యాయవాదుల కోసం ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని కాంగ్రెస్ మల్కాజిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మైనంపల్లి హనుమంత రావు, ఉప్పల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం మల్కాజిగిరి బార్ అసోసియేషన్ అడ్వకేట్లు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి హాజరై మాట్లాడారు. మేడ్చల్ మల్కాజిగిరిలో బార్ సోసియేషన్ కు సొంత భవనాన్ని నిర్మించేందుకు చొరవ తీసుకుంటామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో న్యాయవాదులంతా కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని వారు కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
శనివారం | నవంబర్ 11 2023 | www.navatelangana.com

మేడ్చల్ జిల్లా ఓటర్లు 28 లక్షలు

(మొదటి పేజీ తరువాయి)

ఉప్పల్ నియోజకవర్గంలో..

ముసాయిదా తర్వాత

పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
2,59,850	2,38,993	34	4,98,877

ఫైనల్ జాబితా

పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
2,75,216	2,54,140	40	5,29,396

పెరుగుదల

పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
15,366	15,147	6	30,519

మల్కాజిగిరి నియోజకవర్గంలో..

ముసాయిదా తర్వాత

పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
2,27,895	2,23,300	4	4,51,199

ఫైనల్ జాబితా

పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
2,46,731	2,42,242	11	4,88,984

పెరుగుదల

పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
18,836	18,942	7	37,785

కూకట్‌పల్లి నియోజకవర్గంలో..

ముసాయిదా తర్వాత

పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
2,27,212	2,05,478	120	4,32,810

ఫైనల్ జాబితా

పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
2,42,800	2,20,884	123	4,63,807

పెరుగుదల

పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
15,588	15,406	3	30,997

మరోమారు టాప్‌లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం

జనవరి 5 2023లో విడుదల చేసిన ముసాయిదా ప్రకారం జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో విడుదల చేసిన ఓటర్ల తుది జాబితాను అనుసరించి ఓటర్ల సంఖ్యలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 6,12,700 ఓటర్లతో మొదటి స్థానంలో ఉండగా, విడుదల చేసిన డ్రాఫ్ట్ ప్రకారం కూడా 6,39,548 ఓటర్లతో అత్యధిక ఓటర్లుగా స్థానం నిలబెట్టుకున్నది. 5,67,711 ఓటర్లతో రెండో స్థానంలో మేడ్చల్ నియోజకవర్గం, 4,98,877 ఓటర్లతో ఉప్పల్ నియోజకవర్గం మూడో స్థానంలో, 4,51,199 ఓటర్లతో మల్కాజిగిరి నియోజకవర్గం నాలుగో స్థానంలో ఉండగా, ఆఖరి స్థానంలో 4,32,810 ఓటర్లతో కూకట్‌పల్లి నియోజ కవర్గం నిలిచింది. ఇక తుది జాబితా ప్రకారం 6,99,042 ఓట్లతో కుత్బుల్లాపూర్ మొదటి స్థానంలో నిలువగా, 6,37,838 ఓట్లతో మేడ్చల్ నియోజకవర్గం రెండో స్థానంలో నిలువగా, 5,29,396 ఓట్లతో ఉప్పల్ నియోజకవర్గం మూడో స్థానంలో నిలువగా, 4,88,984 ఓట్లతో మల్కాజిగిరి నియోజకవర్గం నాలుగో స్థానంలో నిలువగా, 4,63,807 ఓట్లతో కూకట్‌పల్లి ఆఖరి స్థానంలో నిలిచింది.

భారీగా పెరుగుదల..

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఓటర్లు అంతకంతకు పెరుగుతూ వస్తు న్నారు. ముసాయిదా ఓటర్ లిస్టు ప్రకారం నియోజకవర్గంలో 26,848 ఓటర్లు కొత్తగా నమోదు నమోదు కాగా, తుది జాబితా ప్రకారం 59,494 మంది ఓటర్లు నమోదైనట్టు కనిపిస్తుంది. ముసా యిదా జాబితా ప్రకారం నియోజ కవర్గంలో ఓటర్లు 6,39,548 ఉండగా వారిలో పురుషులు 3,36, 349 ఓటరు గాను, మహిళలు 3,3,71 మంది ఓటర్లుగా, ఇతరులకు 128 మందిగా నమోద య్యారు. తుది జాబితా ప్రకారం నియోజ కవర్గంలో 6,99,042 ఉండగా 3,66,660గాను, మహిళలు 3,32,223 ఓటర్లుగా, ఇతరులు 159 మంది నమోదైనట్టు తెలుస్తుంది.

నియోజకవర్గంలో పెరిగిన ఓటర్లు ఇలా

జనవరి నెలలో విడుదల చేసిన ముసాయిదా జాబితా ప్రకారం నియోజ కవర్గం లో మొత్తం 6,12,700 మంది ఓటర్లు ఉండగా వీరిలో పురుషులు 3,22, 566 గాను, మహిళలు 2,90,10 మందిగా ఉన్నారు. మరో 124 మంది ఇతరుల జాబితాలో ఉన్నారు. ఆగస్టు జాబితా ప్రకారం నియోజకవర్గంలో ఓటర్లు 6,39,548 ఓటర్లుగా నమోదు అవ్వటంతో 26 వేల పైచిలుకు ఓట్లు కొత్తగా వచ్చి చేరాయి. తుది జాబితా ప్రకా రం 6,99,042 మంది ఓటర్లు ఉండగా, వీరిలో పురుషులు 3,66,660గాను, మహిళలు 3,32,223 ఓటర్లుగా నమోదవ్వడంతో 59వేలకు పై చిలుకు ఓట్లు కొత్తగా వచ్చి చేరాయి.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
శనివారం | నవంబర్ 11, 2023 | www.navatelangana.com

ఆరు గ్యారెంటీ హామీలను గడపగడపకూ తీసుకెళ్తాం

- టీపీసీసీ ప్రతినిధి దేప భాస్కర్ రెడ్డి



నవతెలంగాణ-చైతన్యపురి

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను గడపగడపకు తీసుకెళ్తామని టీపీసీసీ ప్రతినిధి మహేశ్వరం నియోజ కవర్గం నాయకులు దేప భాస్కర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రామకృష్ణ పురం డివిజన్ లో కాంగ్రెస్ మహేశ్వరం అభ్యర్థి కిచ్చేన్నగారి లక్ష్మా రెడ్డికి మద్దతుగా హరి పురి కాలనీ, సాగర్ హిల్స్ కాలనీ, డీబీఆర్ యువసేన అధ్యక్షుడు శేఖర్ ముదిరాజ్ ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన ఎన్నికల కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఆరు గ్యారంటీ కార్డు హామీలతో ప్రజల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలను ఎట్టి పరిస్థితిలో అయినా అమలుచేసి తీరుతామన్నారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, ఆర్కే పురం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు పున్న గణేష్ నేత, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏ గల్లి ఎక్కడుందో తెలియని నాయకులతో జాగ్రత్త

- ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



నవతెలంగాణ-వనస్థలిపురం

ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఏ గల్లి ఎక్కడ ఉందో తెలియని 420 నాయకులతో జాగ్రత్తగా ఉండాలని, తెలంగాణను దేశంలోనే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దడానికి కేసీఆర్, కేటీఆర్ ముందుకు సాగుతున్నారని ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. శుక్రవారం వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఎల్.బి.నగర్ నియోజకవర్గ ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గంపై తనకు పూర్తిస్థాయిగా అవగాహన ఉందని, నియోజకవర్గంలో ఏ గల్లి ఎక్కడ ఉందో తెలియని 420 నాయకులతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఆర్యవైశులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు అండదండగా ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశులకు ఉప్పల్ భాగాయత్ దగ్గర 5 ఎకరాల స్థలం కేటాయించిందని గుర్తు చేశారు. ఆర్యవైశ్యుల అభ్యున్నతి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. ఎల్బీనగర్ చౌరస్తాని ఫ్రీ సిగ్నల్ చౌరస్తాగా మార్చడం జరిగిందన్నారు. ఎస్.ఆర్.డి.పీ.పనుల్లో భాగంగా దాదాపు రూ. 658 కోట్ల వ్యయంతో పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం ఆలేఖ్య టవర్స్ వద్ద సెకండ్ లెవెల్ నూతన స్కై ఫ్లైఓవర్ నిర్మాణ పనులు తుదిదశకు రావడం జరిగిందని తెలిపారు. ఈ పనులు పూర్తి అయ్యాక ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు ఉండవని తెలిపారు. నాగోల్ దగ్గర నూతన సైకిల్ ట్రాక్ నిర్మాణ పనులు కూడా ప్రారంభించామన్నారు.

వనస్థలిపురం ఆటో నగర్ వద్ద అంతర్జాతీయ స్థాయిలో బస్ టెర్మినల్ నిర్మిస్తామని తెలిపారు. ఎల్.బి.నగర్ నియోజకవర్గంలో ఉన్న పార్కులు దేశంలో మరెక్కడా లేవని స్పష్టం చేశారు. రాష్ట్రంలో తొమ్మిదిన్నర ఎండల్లో జరిగిన అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయన్నారు. బీఆర్ఎస్‌ను గెలిపించి మరోసారి రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వ పాలనను కొనసాగించేందుకు మీరు కషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గం మీద వారికి ఎలాంటి అవగాహన లేని కొత్త,కొత్త నాయకులను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముద్దగోని రామ్మోహన్ గౌడ్,క్యామ మల్లేష్,ఉప్పల శ్రీనివాస్ గుప్తా,తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ కమిటీ చైర్మెన్ చింతల రవికుమార్,కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం ధర్మకర్త బిల్లకంటి కిరణ్ కుమార్, పి.రవీందర్, బి. కిరణ్ కుమార్, లక్ష్మణ్, ఇరుగుల రామకృష్ణ, ఆనంద్ రాజ్ పలువురు ఆర్యవైశ్య సంఘ సభ్యులు,పెద్దలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దీపావళి వేడుకలు

నవతెలంగాణ-సంతోష్ నగర్

చంపాపేట్ నారాయణ ఈ టెక్నో పాఠశాలలో శుక్రవారం దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులందరూ దీపాలను సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం హేమంబర్, డీజీఎం గోపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ రోహిణి, వైస్ ప్రిన్సిపాల్ భాగ్య లక్ష్మి, బిందు, ఏఓ గీత తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ అభ్యర్థి సామ సుందర్ రెడ్డి నామినేషన్



నవతెలంగాణ-సంతోష్ నగర్

బీఆర్ఎస్ యకుత్‌పురా ఎమ్మెల్యే అభ్యర్థి సామ సుందర్ రెడ్డి శుక్రవారం నామినేషన్ వేశారు. అంతకుముందు నామినేషన్ భారీ ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్, ఐటి శాఖ మంత్రి కేటీఆర్, హెూం మంత్రి మహమ్మద్ అలీతోనే అభివద్ధి సాధ్యమన్నారు. యకుత్ పురా లో బీఆర్ఎస్ జెండా ఎగుర వేయడం ఖాయమని ఆశాభావం వ్యక్తంచేశారు. నియోజకవర్గం లోని పరిధిలోని రోడ్లు, డ్రయినేజీ, మురుగు, మెట్రో రైలు సమస్యల పరిష్కారం కేసీఆర్ ప్రభుత్వంతోనే సాధ్యమైందన్నారు ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్‌కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామా స్వప్న, సుందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు చింతల శ్రీనివాస్,రాజా అలీ మిరాజ్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌బీ నగర్‌లో జోరుగా బీఆర్ఎస్ అభ్యర్థి ప్రచారం



నవతెలంగాణ -ఎల్‌బీనగర్

ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. శుక్రవారం చైతన్యపూరి డివిజన్ పరిధిలోని మున్సిపల్ కాలనీ, ఇంద్రనగర్ కాలనీ, చుట్టుపక్కల కాలనీల యందు పాదయాత్ర చేశారు. బస్తీవాసులు సుధీర్ రెడ్డికి అడుగడుగునా పూలు, మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బస్తీవాసులు మాట్లాడుతూ ఎన్నో ఇండ్ల నుంచి ఇండ్ల పట్టాల సమస్యలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో పట్టాలు ఇప్పించాలని కోరారు. బస్తీ వాసుల పూర్తి మద్దతు మీకే ఉంటుందన్నారు. అనంతరం సుధీర్‌రెడ్డి నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కారిస్తామని తెలిపారు. ఇప్పుడు నియోజ కవర్గం మీద అవగాహన లేని కొత్త,కొత్త నాయకులు వస్తున్నారని.. జాగ్రత్తగా ఉండాలన్నారు. వారి సొంత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే గొనే ప్రకాష్ రావు వారి పార్టీ నాయకులు అయిన మధుయాష్కీ మీద గతంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. దొంగ వీసాలు,నకిలీ డ్యాక్యుమెంట్లు సష్టించి ఎంతో మందిని మోసం చేశారన్నారు. వారి మీద పోలీస్ స్టేషన్‌లో 420 కేసులు కూడా నమోదయ్యాయని, వారే స్వయంగా ఒప్పుకు న్నారన్నారు. దానికి సంబంధించిన సాక్ష్యాలు యూట్యూబ్‌లో ఉన్నాయి అని తెలిపారు. ఇప్పుడు ఇలాంటి వారు వచ్చి అభివృద్ధి చేస్తామని అనడం హాస్యాస్పదంగా ఉందని తెలిపారు.

అలాగే బీజేపీ నుంచి పోటీ చేస్తున్న సామ రంగారెడ్డి సొంత బంధువుల పొలాలు కబ్జా పెట్టడం వల్ల వారి బంధువులే వారి మీద దాడి చేయడం నిజం కాదా అని ప్రశ్నించారు. ఇంట్లో వారే ఆయనకు ఓట్లు వేయరని. మరి ప్రజల ఓట్లు ఎట్లా వేస్తారన్నారు. రేవంత్ రెడ్డి నేడు టిక్కెట్లు అమ్ముకుంటు రేటెంత రెడ్డిగా మారాడని అన్నారు. గత అయిదు సంవత్సరాలుగా తాను చేసిన అభివృద్ధి పనులు నన్ను గెలిపిస్తాయని ధీమా వ్యక్తంచేశారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు మహేష్ యాదవ్, సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, నర్సిరెడ్డి, పవన్, శరత్ చంద్ర, నరేష్, చిన్నా యాదవ్ పాల్గొన్నారు.

విజయలక్ష్మి జువెలర్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-చైతన్యపురి

వినియోగదారులకు విభిన్న రకాల బంగారు ఆభరణాలను అందుబాటులో ఉంచాలని, వారి మన్ననలు పొందుతూ మరింత అభివృద్ధి చెందాలని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు.కర్మన్ ఘాట్‌లో నుతనంగా ఏర్పాటు చేసిన విజయలక్ష్మి జువలర్స్‌ను శుక్రవారం తెలంగాణ స్వర్ణకారుల సంఘస్త్ర అధ్యక్షులు రాఘవా చారితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సంధర్భంగా విజయలక్ష్మి జువలరీ మేనజింగ్ డైరెక్టర్ చోళ్ళేటి అశోక్, చోళ్ళేటి అరుణ్ మాట్లాడుతూ సొంతంగా మేకింగ్‌తో, కస్టమర్స్‌కు నచ్చిన విధంగా నాణ్యమైన ఆభరణాలను, తక్కువ ధరలతో అందరికీ అందుబాటులో ఉంచామని తెలిపారు. ఎంతో నమ్మకంతో సొంతంగా ఆభరణాలను మగువలకు మెచ్చే విధంగా సరికొత్త డిజైన్‌లతో అందుబాటులో ఉంచామన్నారు.

బీఆర్ఎస్ అవినీతి పాలనను అంతమొందించాలి

- కాంగ్రెస్ అభ్యర్థి మధు యాష్కీ గౌడ్



నవతెలంగాణ-నాగోల్

బీఆర్ఎస్ అవినీతి పాలన అంతమొందించేందుకు ప్రజలంతా ఏకతాటిపై రావాలని కాంగ్రెస్ ఎల్బీనగర్ అభ్యర్థి మధు యాష్కీ గౌడ్ అన్నారు. శుక్రవారం నాగోల్‌లోని బీసీ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం ఇంటికి మద్దతు కోరుతూ వచ్చారు. ఈ సందర్భంగా గుజ్జ సత్యం మాట్లాడుతూ గతంలో బీసీ దళపతి ఆర్ కృష్ణయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపిం చుకున్నామని, ఈసారి ఎల్బీనగర్‌లో బీసీ బిడ మధు యాష్కీ గౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలి పించి అసెంబ్లీకి పంపుతామన్నారు.బీసీలను రాజకీయ పార్టీలు ఓటు వేసే యంత్రాలు గానే గుర్తిస్తున్నారే తప్ప, రాజ్యాధికారంలో వాటా ఇస్తలేరని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరని అన్నారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన సీఎం కేసీఆర్ రూ. వందల కోట్లు సంపాదించుకున్నాడు తప్ప ప్రజల కోసం ఏమీ చేయలేదన్నారు. సీఎం కేసీఆర్ కుటుంబానికి కమీషన్లు వచ్చే పనులు మాత్రమే చేపట్టారన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోను ప్రజలు నమ్మేందుకు సిద్ధంగా లేరన్నారు. లింగోజి గూడా కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి, ఎల్బీనగర్ పద్మశాలి సంఘం అధ్యక్షులు పున్న గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీశైలం, మమత నగర్ కాలనీ ప్రతినిధులు అమరేందర్ రెడ్డి ,రాష్ట్ర ఉపాధ్యక్షుడు చౌటుపల్లి సురేశ్, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ జలపల్లి కిరణ్, గ్రేటర్ ఉపాధ్యక్షుడు పండరినాథ్, రాపోలు నరసింహ ,గడ్డం వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

'బీఆర్ఎస్ గెలుపును ఆపలేరు'



నవతెలంగాణ - చైతన్యపురి

మహేశ్వరం నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపును ఎవరూ ఆపలేరని పార్టీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురు కుంట్ల అరవింద్ శర్మ అన్నారు. శుక్రవారం మంత్రి సబితా ఇంద్రారెడ్డి నామినేషన్ కార్యక్రమానికి ఆర్కె పురం నుంచి డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, అరవింద శర్మ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బైక్ ర్యాలీని స్వర్ణకంచి షాపింగ్ మాల్ నుంచి బయలుదేరి స్ప్రెసి హబ్ ,ఆర్కే పురం, హరిపురి కాలనీ మీదుగా మహేశ్వరం ఎమ్మార్వో కార్యాలయానికి పెద్ద ఎత్తున యువతతో బయలుదేరి వెళ్లారు. షాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ నేంటురి రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రామాచారి, లింగ స్వామి గౌడ్, శ్రీనివాస్, శేఖర్, సాజిద్, ఎస్కే మహమ్మద్, వెంకటేష్ గౌడ్, శ్రీమన్నారాయణ, జాహేద్, జగన్ తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ ఎల్బీనగర్ అభ్యర్థి సామ రంగారెడ్డి నామినేషన్ సందర్భంగా శుక్రవారం బి. యన్ రెడ్డి నగర్ డివిజన్‌కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి కార్యాలయం నుంచి నిర్వహించిన బైక్ ర్యాలీలో భారీ సంఖ్యలో బీజేపీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు, నాయకులకు ధన్యవాదములు తెలియజేశారు.

నవతెలంగాణ- వనస్థలిపురం

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
శనివారం | నవంబర్ 11, 2023 | www.navatelangana.com

సరూర్‌నగర్‌లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ -ఎల్‌బీనగర్

కాంగ్రెస్ మహేశ్వరం అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డికి మద్దతుగా సరూర్ నగర్ డివిజన్ డాక్టర్స్ కాలనీ, లక్ష్మీ నగర్ కాలనీలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం శుక్రవారం జోరుగా జరిగింది. రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బండి మధుసూదన్ రావు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లెంకి ధనరాజ్ గౌడ్ ,పంతంగి రాము గౌడ్, గట్ల రవీంద్ర, ఇమ్రాన్ అలీ, కలముల సంతోష్, పీసీ రెడ్డి,నిర్మలా రెడ్డి, అరుణ, రవళి, శశిల, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాజస్థాన్ నుంచి హైదరాబాద్‌కు మాదకద్రవ్యాలు..



● సరఫరా చేస్తున్న నిందితుల అరెస్టు

నవతెలంగాణ-హాయత్ నగర్

రాజస్థాన్ నుంచి హైదరాబాద్‌కు అనుమతి లేని మాదకద్రవ్యాలను రవాణా చేయడం,అ మ్మడం లాంటివి చేస్తున్న వారిని నాగోల్ పోలీసులతో కలిసి ఎల్‌బీ నగర్ ఎస్ ఓ టీ పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు అంతర్రాష్ట్ర మాదకద్రవ్యాల పెడ్లింగ్ రాకెట్‌ను ఛేదించినట్టు ఎల్‌బీనగర్ ఎస్ఓటీ డీసీపీ మురళీధర్ తెలిపారు. హైదరాబాద్ అంబర్‌పేటకు చెందిన ట్యాంక్ పంకజ్ భాయ్ ప్రజాపతి ముఖేష్ లక్ష్మణ్ జీ భాయ్ బంధువులు. మాదకద్రవ్యాలకు బానిసల య్యారు. తరువాత వారు వాటిని సేకరించడం, అవసరమైన వ్యక్తులకు సరఫరా చేయడం ప్రారంభించారు. తద్వారా అక్రమ మార్గాల ద్వారా సులభంగా డబ్బు సంపాదించారు. రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన ఒక హెరాయిన్ డ్రగ్ సరఫరాదారుని సంప్రదించారు. తరువాత నిందితులు హెరాయిన్‌ను సేకరించడం, మొదలుపెట్టారు. మాదకద్రవ్యాలకు బానిసలైన నిందితులను నాగోల్ క్రాస్ రోడ్ వద్ద పట్టుకుని 70 గ్రాముల హెరాయిన్, 2 మొబైల్ ఫోన్లు, నికర నగదు రూ. 1,570/-, (01) వారి వద్ద నుంచి చిన్న తూకం యంత్రం స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న నిందితులను పట్టుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. సీజ్ చేసిన హెరాయిన్ డ్రగ్ అంత ర్జాతీయ మార్కెట్ విలువ ప్రకారం దాదాపు రూ.50 లక్షలు ఉంటుందని డీసీపీ వెల్లడించారు.

అక్రమ మద్యాన్ని డంపు చేస్తే కఠిన చర్యలు

● ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు



నవతెలంగాణ - చైతన్యపురి

అక్రమ మద్యాన్ని డంపు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని సరూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు అన్నారు. సరూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో అక్రమ మద్యం డంపు లను కలిగి ఉండే అవకాశం ఉన్న నిర్మానుష్య ప్రాంతాలు , గోదాములను శుక్రవారం సరూర్ నగర్ స్టేషన్ అధికారులు, సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ శ్రీనివా సరావు మాట్లాడుతూ వైన్స్ అమ్మకాలను కూడా చాలా సునిశితంగా పరిశీలిస్తున్నామని తెలిపా రు. ఈ దాడులలో సబ్ ఇన్‌స్పెక్టర్లు ముజాహిద్ శుతారి, ఇబ్రహీం పాషా, సిబ్బంది పాల్గొన్నారు.

'కిచ్చన గారి లక్ష్మారెడ్డిని గెలిపించాలి'



నవతెలంగాణ-బడంగ్‌పేట్

బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్ గుల్ గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చన గారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ శుక్రవారం రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బంగారు బాబు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలోనే పేదలకు మేలు జరిగిందన్నారు. కేంద్రం,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



అందెల శ్రీరాములుకు మద్దతుగా ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-బడంగ్‌పేట్

బీజేపీ మహేశ్వరం అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్‌ను గెలిపించాలని కోరుతూ శుక్రవారం పార్టీ బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఉపాధ్యక్షులు వరికుప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో 14వ డివిజన్ పరిధిలో ఉన్న మల్లాపూర్, వెంకటాపూర్, సుల్తాన్ పూర్ గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు మహిళలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైనట్లు తెలిపారు.సీఎం కేసీఆర్ నియంత పాలనకు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. వివిధ కాలనీల పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

యువత ఆలోచించి వివేకంతో ఓటు వేయాలి



● ఎమ్మెల్యే అభ్యర్థి సుధీర్ రెడ్డి

నవతెలంగాణ-సంతోష్ నగర్

రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కఠోర శ్రమ చేస్తున్న బీఆర్ఎస్ పార్టీని ఆదరించి, పార్టీ అభ్యర్థులను కలిసి యువత వివేకంతో ఆలోచించి ఓటు వేయాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే డాక్టర్ దేవి రెడ్డి సుధీర్ రెడ్డి కోరారు. శుక్రవారం వై.ఎస్.ఆర్.సి.పి చంపాపేట్ డివిజన్ కన్వీనర్ కొత్త నరేష్ గౌడ్ నాయకులతో కలిసి సుధీర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు సీనియర్ నాయకులు నల్ల రఘుమారెడ్డి స్థానిక నాయకుల సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 75 ఏండ్ల స్వతంత్ర భారతంలో జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తెలంగాణ ప్రాంత అభివద్ధిని పూర్తిగా విస్మరించాయని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొమ్మిదేండ్ల కాలంలో సీఎం కేసీఆర్ మార్గదర్శకత్వంలో తెలంగాణ రాష్ట్రం దేశ తలసరి ఆదాయాన్ని మించిన ఆదాయంతో ముందుకు సాగుతున్నదన్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భారీ మెజార్టీతో గెలిపించండి : రవిరాజ్



నవతెలంగాణ-సంతోష్ నగర్

ఏఐఎంఐఎం పార్టీని ఓడించాలని.. యాకుత్‌పురా నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని కాంగ్రెస్ యాకుత్‌పురా ఎమ్మెల్యే అభ్యర్థి కే రవిరాజ్ అన్నారు. శుక్రవారం ఆయన నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ సందర్భంగా వారికి మద్దతుగా సీపీఐ హైదరాబాద్ ఎక్జిక్యూటివ్ డివిజన్ కార్యదర్శి షేక్.మహమూద్, సీపీఐ డివిజన్ సహాయ కార్యదర్శి దశరథ్ నాయక్, సిపిఐ నాయకులు పాష,బాలు,అంజయ్య,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపునకు సైనికుల వలె పనిచేయాలని, స్వామివారిని వేడుకున్నట్లు సంరెడ్డి సురేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంటి, ఇంటికి వాడ, వాడకు తిరిగి బీజేపీ అభ్యర్థి గెలుపు కోసం శాయశక్తులా కష్టి చేయాలని దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో అభిషేక్ గౌడ్, యువ మోర్చా అధ్యక్షులు నర్సింగరావు, విశ్వప్రకాష్, కేకే రావు, కిరణ్ కిషోర్, రాకేష్, కార్యకర్తలు అభిమానులు సీనియర్ నాయకులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సంతోష్ నగర్

ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కబ్జాలపైన బుల్‌డోజర్‌తో వస్తా



● బీజేపీ ఎల్బీనగర్ అభ్యర్థి సామ రంగా రెడ్డి

నవతెలంగాణ -ఎల్‌బీనగర్

బీజేపీ ఎల్బీనగర్ అభ్యర్థిగా సామ రంగా రెడ్డి శుక్రవారం నామినేషన్ వేశారు. హయత్ నగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి భారీ ర్యాలీతో గడ్డిఅన్నారం లోని ఎన్నికల కార్యాలయం వరకు వెళ్లారు. ముఖ్య అతిథిగా గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజా సింగ్ మాట్లాడుతూ ఎల్‌బీ నగర్‌లో కమలం జండా ఎగర డం ఖాయం అన్నారు. సామ రంగారెడ్డి ఎల్‌బీ నగర్ ఎమ్మెల్యేగా అసెంబ్లీలో కాలు పెట్టడం ఖాయం అని చెప్పారు. అందుకుగాను సామ రంగారెడ్డిని గెలిపించాలని కార్యకర్తలకు నియోజకవర్గ ఓటర్లు విజ్ఞప్తి చేశారు. బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి మాట్లాడుతూ నియోజక వర్గంలో దోపిడీ పాలన అంతం చెయ్యడానికి పేదలకు న్యాయం చెయ్యడానికి డివిజన్ల అభివృద్ధి చెందాలంటే బీజేపీ అభ్యర్థిగా మీ బిడ్డగా నియోజకవర్గ ఓటర్లు దేవుళ్ళు ఆశీర్వదించాలి అన్నారు . సుధీర్ రెడ్డి ఓడిపోతున్నాననే భయంతో డబ్బు అధికార మదంతో ప్రజలను బీజేపీ కార్యకర్తలను భయ పెట్టి అధికారంలోకి రావాలని చూస్తున్నా డన్నారు.కాంగ్రెస్ పార్టీ అడ్రస్ ఎల్‌బీ నగర్ నియోజకవర్గంలో లేదన్నారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కబ్జాల పైన బుల్ డోజర్ పంపడం ఖాయం అన్నారు. బీజేపీ కార్పొరేటర్లు వంగ మధుసూ దన్ రెడ్డి బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, జీవన్ రెడ్డి, లచ్చిరెడ్డి, అరుణ సురేందర్ యాదవ్, వెంకటేశ్వర రెడ్డి ,పవన్ కుమార్, రంగా నర్సింహా గుప్త ,కళ్లం రవీందర్ రెడ్డి, వనపల్లి శ్రీనివాస్ రెడ్డి , రవీందర్ గౌడ్, జనసేన పార్టీ నాయకులురాలు శిరీష నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ కార్యకర్తలు

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

మండలంలోని జాఫర్ గూడ గ్రామానికి చెందిన 30 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు శుక్రవారం గ్రామ నాయకులు ఎలిమినేటి శంకర్ రెడ్డి, జాఫర్, జంగయ్య జంగారెడ్డి, షేక్ అహ్మద్, కిరణ్ రెడ్డి, లింగారెడ్డి, వెంకటేష్, మల్లేష్, శ్రీశైలం, జైపాల్ రెడ్డి, ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తుందని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ లోనే న్యాయం జరుగుతుందని అన్నారు. అందుకే మల్ రెడ్డి రంగారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి తమవంతు బాధ్యత నిర్వహిస్తామని అన్నారు. కాంగ్రెస్ లో చేరిన వారు జాఫర్ గూడ గ్రామ వార్డు సభ్యులు వెంకటేష్ యాదవ్, నాయకులు జి.మల్లేష్, యాదయ్య, ఇ. యాదిరెడ్డి, ముఖేష్, సాయి గౌడ్, భరత్, వెంకటేష్, నరేందర్, సురేందర్ రెడ్డి, అజయ్, చందు, మాధవ్, సంజీవ ముచ్చుందర్, అనిల్ తదితరులు ఉన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



- మంత్రి సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ-బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గంలోని కాలనీల్లో నెలకొని ఉన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీఎం కేసీఆర్ నాయకత్వంలో తన వంతు కృషి చేస్తున్నానని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 23వ డివిజన్ పరిధిలోని "వెంకటేశ్వర కాలనీ,మారుతి నగర్ కాలనీలలో మున్సిపల్ కార్పొరేషన్ కో ఆప్షన్ సభ్యులు గుర్రం ప్రసన్న వెంకట్ రెడ్డిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశాల్లో ముఖ్య అతిథిగా మంత్రి పాల్గొని మాట్లాడారు. రూ.3 కోట్లతో ఫంక్షన్ హాల్, రూ.4 కోట్లతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్, జిల్లా లైబ్రరీ తదితర సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో విద్యాభివద్ధికి బాటలు వేస్తున్నామన్నారు. రూ.2 కోట్లతో 3 ఎకరాల్లో సకల సదుపాయాలతో అల్మాస్ గూడ పెద్ద చెరువు వద్ద క్రీడా మైదానం ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్,మీర్ పేట్, తుక్కుగూడ,జల్ పల్లి జంట కార్పొరేషన్లు,జంట మునిసిపాలిటీలలో రూ.832 కోట్ల భారీ నిధులతో అభివద్ధి పనులు చేపట్టినట్టు మంత్రి తెలిపారు.జంట కార్పొరేషన్ల పరిధిలో ట్రంక్ లైన్లు,నాలాల నిర్మాణాలతో వరదనీటి ముంపు సమస్యలకు పరిష్కారం చూపుతున్నట్టు చెప్పారు. నాలాల అభివద్ధికి రూ.110 కోట్లతో మహేశ్వరం నియోజకవర్గంలో వివిధ అభివద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. తాగునీటి సమస్య లేకుండా చేయటానికి రూ.280 కోట్లతో మిషన్ భగీరథ ద్వారా పనులు చేపడుతున్నట్టు, అందులో నూతన పైప్ లైన్లు, ట్యాంకులు, రిజర్వాయర్ల నిర్మాణం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో బడంగ్ పేట్,మీర్ పేట్,జల్ పల్లి,తుక్కుగూడ ల పరిధిలోని 11 చెరువులలో రూ.40 కోట్లతో అభివద్ధి, సుందరీకరణ పనులు చేపడుతున్నట్టు మంత్రి తెలిపారు.13 బస్తీ దవాఖానలు, 8 అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి, ఓపెన్ జిమ్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. కాలనీల్లో డ్రయినేజీ, రోడ్ల సమస్యలు పరిష్కరించినట్టు తెలిపారు. కాలనీల సంక్షేమానికి కృషి చేసానని, అందరి ఆశీర్వాదాలు కావాలన్నారు. తనకు మద్దతు తెలుపుతూ సమావేశాలు ఏర్పాటు చేసిన ప్రజలందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. గతంలో పరిస్థితులు ఎలా ఉండెనో,ఇపుడు ఎలా మారాయో చూడాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ స్వప్న జంగారెడ్డి, నాయకులు లిక్కి కృష్ణారెడ్డి,పి.సంతోష్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జననేతకు అడుగడుగునా జనం నీరాజనం..

- నామినేషన్ వేసిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- విజయోత్సవ ర్యాలీని తలపించిన నామినేషన్ ర్యాలీ



నవతెలంగాణ - మీర్ పేట్

బీఆర్ఎస్ మహేశ్వరం ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి సబితా ఇంద్రారెడ్డి భారీ ర్యాలీతో శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే తీగల కష్ణారెడ్డి, రంగారెడ్డి జిల్లా జెడ్పి చైర్‌పర్సన్ తీగల అనిత హరినాథ్ రెడ్డితో కలిసి పూజలు నిర్వహించారు. ఆర్కే పురం, సరూర్ నగర్, జిల్లెలగూడ, మీర్ పేట్ బీఆర్ఎస్ నాయకులు భారీ ఎత్తున తరలివచ్చారు. కార్లు, బైకులతో విజయోత్సవ ర్యాలీని తలపించేలా నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకొని మహేశ్వరం వరకు ర్యాలీగా వెళ్లారు. డబ్బు చప్పుళ్లతో, బ్యాండ్ మేళాలతో నియోజకవర్గం మొత్తం గులాబీ మాయం చేశారు.

ప్రజా పోరాటాల సారథి
సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించండి

- సీపీఐ(ఎం) నందనవనం శాఖ కమిటీ



నవతెలంగాణ-హస్తినాపురం

ఆర్థిక బలంతో అవకాశవాద రాజకీయాలు చేస్తున్న అభ్యర్థులను ఓడించి ఎన్నో త్యాగాలు చేసి ప్రజా పోరాటాలు నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) బలపరిచిన ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్యను గెలిపించాలని సీపీఐ(ఎం) నందనవనం శాఖ కమిటీ సభ్యులు మంథని యాదయ్య, గడ్డం రవీందర్‌లు అన్నారు. శుక్రవారం ఇబ్రహీం పట్నంలో వారు నామినేషన్ వేసిన నేపథ్యం లో నందనవనం శాఖ కమిటీ సభ్యులు పాల్గొని మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తెలంగాణ శాసనసభలో కమ్యూనిస్టులు లేని లోపం స్పష్టంగా కనిపిస్తున్నదని తెలిపారు. కమ్యూనిస్టులను బలహీన పరిచి అడ్డూ అదుపు లేకుండా దోపిడీ చేయాలని బూర్జువా పార్టీలు ప్రయత్నం చేస్తున్నాయన్నారు. వారి డబ్బు మదం, అవకాశవాద రాజకీయాలను ఓడించి కమ్యూనిస్ట్ నాయకులు పగడాల యాదయ్యను అధిక మెజారిటీతో గెలిపించాలని వారు ఇబ్రహింపట్నం ఓటర్లను కోరారు.

ఓటమి భయంతోనే దాడికి పాల్పడ్డారు



- కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి నామినేషన్‌కు స్వచ్ఛందంగా వచ్చిన అశేష జనవాహినిని చూసి తట్టుకోలేక బీఆర్ఎస్ నాయకులు, ఎమ్మెల్యే తనయుడు ప్రశాంత్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తల పై దాడికి ఉసిగొల్పారని కాంగ్రెస్ పార్టీ పెద్ద అంబర్ పేట మున్సిపల్ అధ్యక్షుడు కొత్తపల్లి జైపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు సిద్దంకి కృష్ణ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ విజయశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పెద్ద అంబర్‌పేట మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రశాంతంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ర్యాలీని బీఆర్ఎస్ నాయకులు అడ్డగించి రాళ్ల దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. కాంగ్రెస్ కార్యకర్తలపై చేసిన దాడిని ప్రజలు గమనిస్తున్నారని, ఇలాంటి భయాందోళనకరమైన వాతావరణం సృష్టించడం దారుణమన్నారు. నామినేషన్ దాఖలు చేయడానికి వెళ్తున్న మల్ రెడ్డి రంగారెడ్డికి మద్దతుగా వెళ్తుంటే బీఆర్ఎస్ నాయకులు తమను చూసి వెకిలి చేష్టలతో కవ్వింపు చర్యలకు పాల్పడుతూ రాళ్ళదాడికి దిగారన్నారు. తిరిగి ప్రతి దాడికి పూనుకుంటే బీఆర్ఎస్ నాయకుల పరిస్థితి ఎలా ఉండేదో ఒకసారి అలోచిం చుకోవాలని గుర్తు చేశారు. ఇలాంటి కవ్వింపు చర్యలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు చామ విజయ శేఖర్ రెడ్డి, పసుల రాజేందర్,గ్యారాల శ్రీనివాస్, దేవుడి వేణుగోపాల్ రెడ్డి, కందాడ సుప్రసేనా రెడ్డి, ఓరుగంటి కొండల్, జోర్క శ్రీరాములు, పాలడుగు నాగార్జున, గంట శ్రీనివాస్ రెడ్డి, చెవుల చిరంజీవి,యంజాల పరమేశ్వరి సంజీవ తదితరులు పాల్గొన్నారు.

చార్మినార్‌లో నామినేషన్లు...



నవతెలంగాణ-ధూల్ పేట్

చార్మినార్ శాసనసభ నియోజకవర్గం-66 లో నామినేషన్ల ప్రక్రియ చివరి రోజు సందర్భంగా శుక్రవారం 18 నామినేషన్లు వచ్చాయని చార్మినార్ శాసనసభ నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జీహెచ్ఎంసీ చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ టీ. వెంకన్న తెలిపారు. ఇప్పటి వరకు 22 మంది అభ్యర్థులు, 31 నామినేషన్లు అందజేశారని చెప్పారు. బీఎస్పీ నుండి అబ్రార్ హుస్సేన్, ఏఐఎంఐఎం మోసిన్ బిన్ అబ్దుల్లా బాలాల, బీఆర్ఎస్ మహమ్మద్ సలావుద్దిన్ లొధి, ఏఐఎంఐఎం మీర్ జుల్ఫీక ర్ అలీ, బీజేపీ మేఘరాణి అగర్వాల్, నవ్రంగ్ కాంగ్రెస్ పార్టీ జినత్ బేగం, ధర్మ సమాజ్ పార్టీ ఎస్. జయ కష్ణలు వేయగా ఇండిపెండెంట్ గా జూనైద్ అన్నం సిద్ధిఖీ, బీ. రాజేందర్ కుమార్, మిర్జా అస్కర్ అలీ భేగ్, మహమ్మద్ అమానుల్లా షరీఫ్, సి. హీరేందర్, ఉప్పు వేణు, ఎర్రోళ్ల దర్శన్, షేక్ మొయిన్ లు నామినేషన్ లు వేశారు.



ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-నాగోల్

ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ ఎల్బీనగర్ అభ్యర్థి దేవి రెడ్డి సుధీర్ రెడ్డికి మద్దతుగా నాగోలు డివిజన్ బి.ఆర్.ఎస్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నేతలు కార్యకర్తలు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్, బీజేపీలను నమ్మి మోసపోవద్దని ప్రజల కోసం పనిచేసే పార్టీకి మరోసారి అవకాశం కల్పిస్తే మరింత అభివద్ధిని చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాగోల్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు భరత సింహారెడ్డి , రామకష్ణారెడ్డి , కవిత , మరియమ్మ , అలాగే విజయ్ కుమార్ , సతీష్ , అలాగే సతీష్ , కష్ణ శ్రవణ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



వాహనాలు తనిఖీలు చేస్తున్న మలక్‌పేట్ ఎక్సైజ్ సిబ్బందితో కలిసి నియోజకవర్గం పరిధిలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్పీ పవన్ కుమార్ ఆదేశం మేరకు సీఐ ఎక్సైజ్ జె. గోపాల్, ఎస్సై అనీష్ ఉద్దీన్, శంకర్ సిబ్బంది తనిఖీలు చేపట్టారు.
నవతెలంగాణ-సంతోష్‌నగర్

అంతర్రాష్ట్ర మాదకద్రవ్యాల వ్యాపారి అరెస్ట్.



నవతెలంగాణ-హాయత్ నగర్

గంజాయి సరఫరా చేస్తున్న నిందితుడిని ఎలబీనగర్ ఎస్ఓటీ పోలీసులు,అబ్దుల్లా పూర్ మెట్ పోలీసులు సంయుక్తంగా కలిసి అదుపులోకి తీసుకున్నారు. ఎస్ఓటీ డీసీపీ మురళీధర్ తెలిపిన వివరాల ప్రకారం పూణే, మహారాష్ట్రకు చెందిన (పెడ్లర్)నిందితుడు వినోద్ కిషన్ రావు భాస్కే / సోను / రాజు డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా గంజాయి రవాణా ద్వారా సులభంగా డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్నాడు.నిందితుడు ఒక డ్రగ్ పెడ్లర్‌తో పరిచయం కలిగి ఉన్నాడు. మహారాష్ట్రలో ఈ అక్రమ వ్యాపారం చేస్తూ అక్రమంగా సంపాదిస్తున్నారు.విశాఖపట్నం ఏజెన్సీ ప్రాంతం నుంచి మహారాష్ట్ర ఇతర ప్రాంతాలకు గంజాయిని రవాణా చేస్తే రూ.60,000/- (ఒక్కో సరుకుకు) అందజేస్తానని హామీ ఇచ్చాడు. రిసీవర్ సూచనల మేరకు నిందితుడు వినోద్ కిషన్ రావు భాస్కే ఆంధ్రప్రదేశ్‌లోని వైజాగ్‌కు వెళ్లి ఒక మూల నుంచి 30 కిలోల గంజాయిని సేకరించి హైదరాబాద్ మీదుగా మహారాష్ట్రకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో పెద్ద అంబర్ పేట ఓఆర్ఆర్ వద్ద అడ్డగించి, నిందితుడిని నిషిద్ధ గంజాయితో పాటు పట్టుకున్నారు. అతని వద్ద నుంచి 30 కేజీల గంజాయి,ఒక ఫోన్ స్వాధీనం చేసుకున్నారు .తదనంతరం నిందితుడిని రిమాండ్ కు తరలించారు

హైదరాబాద్ చేరుకున్న సాధారణ పరిశీలకులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల కమిషన్ నియమించిన జనరల్ అబ్జర్వర్లు శుక్రవారం హైదరాబాద్‌కు చేరుకున్నారు. హైదరాబాద్ జిల్లాలోని 15 నియోజకవర్గాలకు ఆయా రాష్ట్రాలో పనిచేస్తున్న 8మంది సీనియర్ ఐఏఎస్‌లను జనరల్ అబ్జర్వర్లుగా నియమించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయానికి వచ్చిన సమీర్ వర్మను జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ స్వాగతం పలికారు. ఎన్నికల కమిషన్ సమీర్ వర్మను చార్మినార్-చాంద్రాయణగుట్ట అసెంబ్లీ నియోజకవర్గాలకు నియమించారు. జిల్లాలో జరిగే ఎన్నికల ఏర్పాట్లను ఆయనకు వివరించారు. ఎన్నికల అనుమతుల కోసం సత్వరంగా అనుమతులు ఇచ్చేందుకు సువిధా, ఎం.సీ.సీ కంట్రోల్ రూం, కమాండ్ కంట్రోల్ రూంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా మద్యం షాపులు, ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్.ఎస్.టీ టీమ్‌లకు వాహనాలకు ఏర్పాటు చేసిన జీపీఎస్ సిస్టమ్ ద్వారా తనిఖీ, చెక్ పోస్టులు తనిఖీ డీ ఆర్ సీ వద్ద ఇక్కడి నుండే పర్యవేక్షణ చేసేందుకు సీసీ కెమెరా ద్వారా తనిఖీ చేసే విధానాన్ని జిల్లా ఎన్నికల అధికారి సాధారణ పరిశీలకులకు వివరించారు. జిల్లాలో ఆధునిక వ్యవస్థతో తనిఖీ ఏర్పాటుపై సాధారణ పరిశీలకులు సమీర్ వర్మ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కమిషనర్ ఎలక్షన్ శంకరయ్య, ఎన్నికల ఫిర్యాదుల పరిష్కార నోడల్ అధికారి బాషా, ఇతర నోడల్ అధికారులు తదితరులు పాల్గొ న్నారు.

వీరే అబ్జర్వర్లు

1) మలక్ పేట్ - అంబర్ పేట్ నియోజకవర్గాలకు యతీంద్ర ప్రసాద్
2) చార్మినార్ - చాంద్రాయణ గుట్ట నియోజకవర్గాలకు సమీర్ వర్మ
3) ఖైరతాబాద్ - జూబ్లీహిల్స్ నియోజకవర్గాలకు జె.జయకాంతన్
4) సనత్ నగర్ - నాంపల్లి నియోజకవర్గాలకు డా. అహ్మద్ ఇక్బాల్
5) కార్వాన్ - గోషామహల్ నియోజకవర్గాలకు కవిత రాము
6)యాకత్‌పుర - బహదూర్‌పుర నియోజకవర్గాలకు దీపాంకర్ సిన్హా
7) సికింద్రాబాద్ - సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గాలకు గాయత్రి క్రిష్ణన్.బి
8) ముషీరాబాద్ నియోజకవర్గానికి సచీంద్ర ప్రతాప్ సింగ్

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
శనివారం | నవంబర్ 11, 2023 | www.navatelangana.com

పాఠశాల సిబ్బందికి ఆర్థిక సహాయం అందజేత



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం కేపీహెచ్‌బీ కాలనీలోని భువన విజయం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మీనా రాజ కుమారి గతంలో ఇద్దరు ఉపాధ్యాయులకు, పాఠశాలలోని తరగతి గదులు శుభ్రం చేసే వ్యక్తికి వేతనాన్ని ఇవ్వమని శ్రీరంగం ఫౌండేషన్ చైర్మెన్ డా. సత్యం శ్రీరంగంని కోరారు. శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇచ్చిన మాట ప్రకారం అక్టోబర్ నెల వేతనాన్ని కూడా శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్మెన్ ఇందుమతి శ్రీరంగం చేతుల మీదుగా పాఠశాలలో సిబ్బందికి అందజేశారు.

కుత్బుల్లాపూర్‌లో కూన శ్రీశైలంకు జన నీరాజనం



- నామినేషన్ దాఖలు చేసిన కూన శ్రీశైలం గౌడ్
- గజమాలతో సత్కరించిన బీజేవైఎం నేతలు

నవతెలంగాణ- కుత్బుల్లాపూర్

హెచ్‌ఎంటీ రోడ్డులో పోలీసులు శ్రీశైలం గౌడ్ ర్యాలీని అడ్డుకోవడంతో, బీజేపీ నేతలకు పోలీసులకు వాగ్వాదం జరిగింది. కూన శ్రీశైలం గౌడ్‌తో పాటు మరికొంతమందిని అనుమతించడంతో సద్దు మణిగింది. నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న కర్ణాటక మాజీ ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ సుధాకర్, కర్ణాటక చిక్బల్లాపూర్ ఎమ్మెల్యే రామచంద్ర గౌడ, బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లారెడ్డిలు పాల్గొన్నారు. గాజులరామారం చిత్తారమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం బైక్ ర్యాలీ ప్రారంభించారు.

షాపూర్ నగర్ రోడ్ షోలో కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ ప్రజలు గత 25 సంవత్సరాలుగా నాకు అండగా ఉండి, నన్ను పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మెన్‌గా, 2009లో స్వతంత్ర అభ్యర్థిగా నన్ను ఎమ్మెల్యే చేశారు. కుత్బుల్లాపూర్ ప్రజలే నా బలం..నా బలగం..వారి అండదండలతో, వారి ఆశీర్వాదాలతో కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థిగా ఈరోజు నామినేషన్ వేస్తున్నాను.

కాంగ్రెస్ అభ్యర్థి జూబ్లీ హిల్స్‌లో ఉంటాడు..

నేను పదవులు ఉన్నా.. లేకున్నా ఎప్పుడు మీకు అందుబాటులోనే షాపూర్ నగర్ బస్తీలోనే ఉంటా అన్నారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు రెండు ఒకటే అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే మళ్లీ బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతారు. కేసీఆర్‌కు అమ్ముడుపోతారు. బీఆర్‌ఎస్‌ను కొట్టే దమ్మున్న పార్టీ బీజేపీ.. కేసీఆర్‌ను కొట్టే దమ్మున్న నాయకులు బీజేపీలోనే ఉన్నారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలో దొంగ మాటలు నమ్మకండి.. రెండుసార్లు గెలిపించిన బీఆర్‌ఎస్ అభ్యర్థి కుత్బుల్లాపూర్‌ను ఆగం చేసిండు. ఈసారి ప్రజలు ఆగం కావద్దు. నేను గెలిస్తే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పెన్షన్లు రేషన్ కార్డులు ఇండ్ల పట్టాలు ఇప్పిస్తా అన్నారు. కమలం పువ్వు గుర్తుకు ఓటేసి నన్ను గెలిపించండి. మీకు సేవ చేసి రుణం తీర్చుకుంటా అని తెలిపారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపల్ బహదూర్ పల్లి గ్రామనికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు పిట్ల శ్రీనివాస్ ముదిరాజ్ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోలన్ హనుమంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, ఓబీజీ అధ్యక్షులు కుమార్ యాదవ్, ఏఆర్. సాధు యాదవ్, డి.రాహుల్ , వేణుగోపాల్ రెడ్డి , సురేష్ రాజ్ పాల్గొన్నారు. నవతెలంగాణ-దుండిగల్



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ని, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిని కలిసిన ప్రగతి నగర్ 3వ డివిజన్ శిల్పా లేఔట్ సభ్యులు. ఈ సందర్భంగా వారి ప్రాంతంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించగలరని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి ఎల్లపుడూ కృషి చేస్తామని తెలియజేశారు. నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కృష్ణారావుని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలి

- కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు కోరారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని ఖైత్లాపూర్, రాఘవేంద్ర కాలనీలలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మూడవసారి ఘనవిజయం సాధించాలని కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం , కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు చేసిన పనులు, అందించిన పథకాలను వివరించారు. కూకట్ పల్లి నియోజకవర్గం మరింత అభివృద్ధి జరుగాలంటే బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మేజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో



డివిజన్ అధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్ గౌడ్, మహిళ అధ్యక్షురాలు అనితా శ్రీపాద, అరుణ శెట్టి, సంతోష్ కుమార్, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తున్న ఏకైక సీఎం కేసీఆర్

- కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తున్న దేశంలోనే ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. శుక్రవారం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీరాం నగర్‌కి చెందిన బీజేపీ పార్టీ యువకులు బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు శేఖర్, కుమార్, స్వామి, మహేష్‌ల ఆధ్వర్యంలో కార్పొరేటర్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ప్రతి ఒక్కరు ఆకర్షితులై బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ ఆదరిస్తూ ఆశీర్వాదిస్తున్నారని ఆయన తెలిపారు. సంక్షేమ పథకాలను చూసి ఇతర పార్టీలకు చెందిన సీనియర్ నాయకులు సైతం తమ వెంట రావడం పార్టీకి శుభసూచకం



అన్నారు. హైదర్ నగర్ డివిజన్ లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీ ఖాళీ అయిందన్నారు. ప్రతి ఒక్కరు బీఆర్‌ఎస్ పార్టీ పటిష్టతకు సైనికుడిగా పనిచేయాలన్నారు. బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన యువకులు శివ, కర్ణాకర్, సాయి కిషోర్, నర్సింహా, యుగేందర్, మహేందర్, కిరణ్, భువనేశ్వర్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్‌ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయోభిలాషులు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మర్రి రాజశేఖర్ రెడ్డి సేవా కార్యక్రమాలు భేష్



- షూటర్ ఇషా సింగ్

నవతెలంగాణ-మల్కాజిగిరి

మర్రి అరుంధతి సూపర్ స్పెషాలటీ ఆస్పత్రిని స్థాపించి పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలను అందిస్తున్న మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి స్ఫూర్తి యువతకు స్ఫూర్తి ప్రధాత అని భారత స్టార్ షూటర్ ఇషా సింగ్ అభిప్రాయపడింది. శుక్రవారం దుండిగల్‌లోని అరుంధతి ఆస్పత్రిని సందర్శించిన ఇషా అక్కడ వైద్యం తీసుకుంటున్న పేషంట్లతో ముచ్చటించారు. డాక్టర్లు ఇస్తున్న ట్రీట్‌మెంట్ ఎలా ఉందని, సదుపాయాలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఉచితంగా మంచి వైద్యం అందిసున్నారని రోగులు సంతృప్తి వ్యక్తం చేశారు. రోజుకి దాదాపు 1200 మందికి పైగా ఉచితంగా వైద్య సేవలందించడంతో పాటు గుండె సర్జరీలు మొదలు అన్ని ఆపరేషన్లు పైసా తీసుకోకుండా చేస్తుండడం పట్ల ఇషా హర్షం వ్యక్తం చేశారు. అమ్మకి ఇచ్చిన మాట మేరకు ఇంత పెద్ద హాస్పటల్ నిర్మించి, పేదలకు ఉచితంగా వైద్యం అందిస్తున్న మర్రి రాజశేఖర్ రెడ్డిది చాలా గొప్ప మనసు అని కొనియాడారు. అనంతరం అరుంధతి వైద్య కళాశాల విద్యార్థులతో కొద్ది సేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మర్రి లక్ష్మణ్ రెడ్డి, వైద్యులు హర్షవర్ధన్ రెడ్డి, ఇతర ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆశీర్వాదంతోనే బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తుంది



- కార్పొరేటర్ బి. విజయ శేఖర్ గౌడ్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశీర్వాదంతోనే మూడోసారి మళ్లీ అధికారంలోకి బీఆర్‌ఎస్ ప్రభుత్వం వస్తుందని రంగారెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ బి.విజయ శేఖర్ గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలో సంజయ్ గాంధీనగర్, గుబురు గుట్ట, దావూద్ బస్తీ అంతలలో డివిజన్ ఇన్‌చార్జి అజెష్ నాయర్, బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి గడప గడపకు మ్యానిఫెస్టో కరపత్రాలను అందజేశారు. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కేపి. వివేకానంద్ ను కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించా లని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, బస్తీల సంక్షేమ సంఘం నాయకులు, సీనియర్ నాయకులు, మాజీ వార్డు మెంబర్లు, మహిళ నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
శనివారం | నవంబర్ 11, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్‌లో చేరిన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుతాడి రవీందర్



నవతెలంగాణ-జవహర్‌నగర్

కాంగ్రెస్ తుఫానులో బీఆర్ఎస్ కొట్టుకుపోతుందని, అవినీతిప్రభుత్వానికి ప్రజలు చమరగీతం పాడుతారని మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి అన్నారు.శుక్రవారం జవహర్ నగర్ కార్పొరేషన్‌లో మాజీ ఎమ్మెల్యేలు మలిపెద్ది సుధీర్‌రెడ్డి, హన్మంతరావు,రాష్ట్ర నాయకులు హరి వర్ధన్‌రెడ్డి, నక్క ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి కుతాడి రవీందర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో బీఆర్ఎస్‌పై ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని తెలిపారు. పథకాల పేరుతో ప్రజలను మభ్యపెడుతూ కాలం వెళ్లదీశారని, బీఆర్ఎస్ కార్యకర్తలకే పథకాలు అందాయని, అర్హులైన పేదలకు పథకాలు అందలేదన్నారు. ప్రజలంతా మల్లారెడ్డి చేసిన అరాచకాలను మర్చిపోబోరని పేర్కొన్నారు. టీడీపీ, బీఆర్ఎస్, బీజేపీకి చెందిన 500 మంది కార్యకర్తలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, కార్పొరేటర్ నిహారికగౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్, కాయిత రాజుయాదవ్, వినయ్‌కుమార్, రాజు, ప్రవీణ్ యాదవ్, నదానందం, వేణు, మహిళా కమిటీ నాయకులు పాల్గొన్నారు.

ఎంఎల్‌ఆర్‌ఐటీలో 'ఇషా'కు ఘన సత్కారం



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆసియా క్రీడల్లో స్వర్ణం సహా నాలుగు పతకాలు సాధించిన తొలి భారత మహిళా షూటర్ ఇషా సింగ్‌ను ఎంఎల్‌ఆర్‌ఐటీ విద్యా సంస్థల చైర్మెన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఘనంగా సత్కరించారు. శుక్రవారం కాలేజీలోని ఇండోర్ బ్యాడ్మింటన్ స్టేడియంను ఇషా సందర్శించి, అక్కడి టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్, షూటింగ్, ఫెన్సింగ్ క్రీడాకారులతో సరదాగా ముచ్చటించారు. ఈ సందర్భంగా వర్ధమాన క్రీడాకారులు ఇషాను అడిగి పలు విషయాలను తెలుసుకున్నారు. ప్రధాన టోర్నమెంట్‌లో ఒత్తిడిని ఎలా తట్టుకుంటావు..? ఏ విధంగా సాధన చేస్తావు..? వంటి పలు ప్రశ్నలకు ఇషా వారికి సమాధానాలు ఇచ్చారు. అనంతరం ఇషాను లక్ష్మణ్‌రెడ్డి, కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీనివాస రావు, డీన్ రాధిక ఘనంగా సన్మానించారు.



బీఆర్ఎస్ కార్వాన్ అభ్యర్థి కృష్ణ మిత్ర
భారీ ర్యాలీతో నామినేషన్



నవతెలంగాణ-ధూల్‌పేట్

కార్వాన్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి కృష్ణ మిత్ర నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీతో నామినేషన్ కు బయలు దేరారు. నియోజకవర్గంలోని వివిధ డివిజన్‌ల బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలి వచ్చి ర్యాలీలో పాల్గొనడంతో దారిలో సందడిగా మారాయి. ర్యాలీతో గోల్కొండ మండల రిటర్నింగ్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. ప్రజల ఆశీర్వాదంతో కార్వాన్‌లో విజయం సాడిస్తమన్నారు.

నీతి నిజాయితీకి ఓటేయాలంటే బీజేపీకి ఓటేయండి



- **బీజేపీ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసిన ఏనుగు సుదర్శన్‌రెడ్డి**

నవతెలంగాణ-కీసర

నీతి నిజాయితీకి ఓటేయాలంటే బీజేపీకి ఓటేయాలని మేడ్చల్ అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం కీసర ఆర్‌డీఓ కార్యాలయంలో మేడ్చల్ ఎన్నికల అధికారి రాజేష్ కుమార్ గౌడ్‌కు మేడ్చల్ అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి నామినేషన్ పత్రాలను అందజేశారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. బీజేపీ అధినాయకత్వం తనపై నమ్మకంతో ఎమ్మెల్యే టికెట్ కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ లోని అందరినీ కలుపుకుని ప్రచారం చేస్తానన్నారు.

బీజేపీ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్‌రెడ్డిని కలిసిన నేతలు



నవతెలంగాణ-కీసర

బీజేపీ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్‌రెడ్డిని నాగారం మున్సిపాలిటీ రాంపల్లి గ్రామానికి చెందిన బీజేపీ మేడ్చల్ జిల్లా ఎస్సీమోర్చా ప్రధాన కార్యదర్శి మంచాల మహేందర్, నాగారం మున్సిపాలిటీ బీజేపీ ఎస్సీమోర్చా అధ్యక్షుడు పొడువల్ల రవీందర్, ప్రధానకార్యదర్శి నీరుడు మధుబాబు తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని మేడ్చల్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్‌రెడ్డి వారికి సూచించారు.


మీ నమ్మకాన్ని వమ్ము చేయనూ..



- **ఎమ్మెల్యే అభ్యర్థి పి విజయారెడ్డి**

నవతెలంగాణ -బంజారాహిల్స్

యాదిలో ఉండే ప్రజా ప్రతినిధులు చాలా అరుదుగా ఉంటారని మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా సదా మీ సేవలో ఉంటాననీ ఖైరతాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయ రెడ్డి అన్నారు. శుక్రవారం వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలోని సింగాడ బస్తీలో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల కార్డును ప్రజలకు వివరిస్తూ, బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను తెలియజేస్తూ ప్రచారం చేశారు. ఎన్నికలు వచ్చాయని ఓట్ల కోసం, మరోకసారి ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి వారికి బుద్ధి చెప్పాలని సూచించారు. పేదలందరికీ కాంగ్రెస్ హయాంలోనే న్యాయం జరిగిందని విజయారెడ్డి గుర్తు చేశారు. సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం విడుదల ప్రకటించిన 6 గ్యారెంటీలను కరపత్రాల ద్వారా ప్రజలకు తెలిపారు. కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గంలోని మాజీ కార్పొరేటర్లు, పలు డివిజన్ల అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, బస్తీ వాసులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



'ఆశీర్వదించండి.. అందుబాటులో ఉంటా'



నవతెలంగాణ-కాప్రా

ప్రజలు ఆదరించి గెలిపిస్తే ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటానని బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం నాచారం డివిజన్, ST. PETERS MODEL SCHOOLలో నిర్వహించిన FOOD FISTA కార్యక్రమానికి ముఖ్యతిథిగా బండారి లక్ష్మారెడ్డి, నాచారం సీనియర్ నాయకులు సాయిజెన్ శేఖర్‌తో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా బండారి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన కరస్పాండెంట్ ఉదయ్ కుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. స్కూల్‌లో ఏ సమస్య ఉన్నా నాతో చెప్పండి, నేను పరిష్కరిస్తానని భరోసానిచ్చారు. మీ అందరి కోసం ఉప్పల్ నియోజకవర్గంలో ఒక జూనియర్, డిగ్రీ కాలేజ్ తీసుకొస్తానని పేర్కొన్నారు. మీలో మెడిసిన్ సీటు వచ్చి ఫీజు కట్టలేని పరిస్థితి ఉంటే నాతో చెప్పండి, మా ట్రస్ట్ ద్వారా ఫీజు చెల్లించి చదివిస్తానని తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గంలో మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుకు వేసి తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఉదయ్, డైరెక్టర్ విద్యా స్రవంతి, ప్రిన్సిపల్ శివాప్రితిక పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
శనివారం | నవంబర్ 11, 2023 | www.navatelangana.com

మరోసారి అవకాశం కల్పించండి

● బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ వినతి



నవ తెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలో పదేళ్ళ కాలంలో కనీవినీ ఎరుగని రీతిలో ప్రారంభించిన అభివృద్ధి పనులన్నీ సాఫీగా కొనసాగేందుకు తనకు ఎంఎల్ఏగా, బీఆర్ఎస్ అధినేత కెసిఆర్‌కు ముఖ్యమంత్రిగా మరోసారి అవకాశం కల్పించాలని సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజలను సికింద్రాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ కోరారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచార పాదయాత్రలో భాగంగా ఆయన శుక్రవారం మెట్టుగూడ డివిజన్ పరిధిలో స్థానిక కార్పొరేటర్ రాసురి సునీత తో కలిసి విస్తృతంగా పర్యటించారు. దూద్ బావి, చింత బావి, టీ ఆర్ నగర్, పార్థి బస్తి, హమాలి బస్తి, 8 నెంబరు గల్లి, చిలకలగుడా తదితర ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించారు. అన్ని బస్తీలు, కాలనీల్లో జనం పద్మారావుకు నీరాజనాలు పలికి ఘనంగా స్వాగతం పలికి ఎన్నికల్లో మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ కొత్తగా రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయల నిధులను వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగిస్తోందని తెలిపారు. 50 సంవత్సరాల కాలంలో చేపట్టని అభివృద్ధిని పదేళ్లలో చేపట్టామని, హామీలు ఇవ్వని పనులను కూడా చేపట్టామని తెలిపారు. మెట్టుగూడ డివిజన్‌ను అభివృద్ధి పథం లో నడుపుతున్నామని పద్మారావు గౌడ్ అన్నారు. యువజన సర్వీసుల శాఖను సికింద్రాబాద్ అభివృద్ధికి వినియోగించుకొని సెట్విన్ కేంద్రం ఏర్పాటు చేయడంతో పాటు జాబ్ మేళా లను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. మరోసారి ఎంఎల్ఏగా మీకే అవకాశం కల్పిస్తామని పలు బస్తీల ప్రజలు పద్మారావుకు హామీ ఇచ్చారు. మెట్టుగూడ కార్పొరేటర్ రాసురి సునీత రమేష్ తో పాటి కార్పొరేటర్లు సామల హేమ, ప్రసన్న లక్ష్మి, కంది శైలజ లతో పాటు బీఆర్ ఎస్ నాయకులు, సుంకు రాం చందర్, వివిధ సంఘాల ప్రతినిధులు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు.

ఓటునమ్మి మోసపోకు

● ఎమ్మెల్యే అభ్యర్థి దానం



నవతెలంగాణ-బంజారా హిల్స్

ప్రజలకు ఓటు అడిగే హక్కు మాకే ఉందని ఖైరతాబాద్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దానం అన్నారు. ఓటుకూ డబ్బులిచ్చే వారి మాటలు విని అభివృద్ధికి ఆటంకం కలిగించే మాటలను నమ్మి మోసపోవద్దని అన్నారు. శుక్రవారం ఖైరతాబాద్ నియోజకవర్గంలోని బంజారాహిల్స్ వెంకటేశ్వర కాలనీ సోమాగూడ డివిజన్, జూబ్లీహిల్స్ డివిజన్‌లో కాంగ్రెస్, బీజేపీ పార్టీకి చెందిన కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం దేశానికి అభివృద్ధిలో ఆదర్శమని అగ్రగామిగా ఉన్న రాష్ట్రాన్ని ఆగం చేసే వారి చేతిలో పెడితే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పార్టీలు ఎన్నికల సమయంలో మాత్రమే కనిపిస్తా యని సూచించారు. జూబ్లీ హిల్స్ డివిజన్ పరిధిలోని 18 బస్తీల్లో ఉన్న అనేక సమస్యల్ని పరిష్కరించామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టికెట్ అమ్మే దుకాణం పెట్టారని సీనియర్ నాయకులు ఉదాహరణకు మాజీ ఉప ముఖ్యమంత్రిగా చేసిన వారికే టికెట్ రాలేదన్నారు. ప్రచార కార్యక్రమంలో నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి,వెంకటేశ్వర కాలనీ డివిజన్ కార్పొరేటర్ మన్నే కవిత రెడ్డి,సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్, జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్,డివిజన్ అధ్యక్షులు,ఇన్చార్జి నాయకులు ముఖ్య నాయకులు మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

అంబర్‌పేటలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



నవ తెలంగాణ-అంబర్ పేట:

అసెంబ్లీ ఎన్నికల్లో నామినేషన్ల పర్వం ముగియడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేష్ తన ప్రచార పర్వాన్ని ముమ్మరం చేశారు. ఇప్పటికే అంబర్ పేట నియోజకవర్గంలోని అంబర్‌పేట, బాగ్ అంబర్ పేట, గోల్నాక, నల్లకుంట, కాచిగూడ డివిజన్లలోని పలు ప్రాంతాలను సగం చుట్టేసి ప్రచారంలో ముందున్న కాలేరు వెంకటేష్ శుక్రవారం అంబర్ పేట డివిజన్‌లో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ముమ్మర ప్రచారం నిర్వహించారు. న్యూపటేల్ నగర్ బుజిలి మహంకాళీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్థానిక కార్పొరేటర్ విజయకుమార్ గౌడ్, వంద లాది మంది పార్టీ శ్రేణులతో కలిసి ఆయన ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, గత ఐదేండ్లుగా తాను చేసిన అభివృద్ధి పనులతో పాటు బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయ్యాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు అడుగడుగునా మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలుకుతూ తమ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బీఆర్ఎస్ నాయకులు లవంగు ఆంజనేయులు, ఎర్రబోలు నంసింహారెడ్డి, మోర శ్రీరాములు తదితరులు ఉన్నారు.

ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ రాంనగర్ డివిజన్‌లో ధన్వంతరి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు రాకేశ్ చేర్యాల నాయీ హాజరై మాట్లాడుతూ వైద్య బ్రహ్మలుగా, నాధ బ్రహ్మలుగా, క్షురకులుగా, మంత్రసానులుగా ఎందరికో సేవలు అందిస్తున్న ఏకైక కులం నాయీ బ్రాహ్మణ కులం, అలాగే వాడ వాడన ప్రతి జిల్లాలో ఈ యొక్క ధన్వంతరి వేడుకలు ప్రతీ ఒక్కరు జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మనోహర్, నరసింహ వైద్య కళాకారుల సంఘం అధ్యక్షులు జైహింద్, అశ్విన్, బాబురావు, శ్రీకాంత్, ప్రభు, రామ్మూర్తి, విజయ్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

బాగ్ అంబర్‌పేటలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ-అంబర్‌పేట

బాగ్ అంబర్‌పేటలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని అంబర్ పేట్ కాంగ్రెస్ అభ్యర్థి డా. సి. రోహిన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ కార్పొరేటర్లు పి జ్ఞానేశ్వర్ గౌడ్, పి నరయణస్వామి, నాయకులు ఆర్ లక్ష్మణ్ యాదవ్, శంబుల శ్రీకాంత్ గౌడ్ ,శంబుల ఉష్షశ్రీ ,లక్కతి యాదగిరి, గడ్డం శ్రీధర్ గౌడ్, రాంమోహన్ రావు, రాజేశ్వర్ రావ్, కోటం అనిల్, సునిత రెడ్డి, సుధాకర్ , ప్రభాకర్, కిషోర్, మహేష్ ,లావణ్య తదితరులు పాల్గొన్నారు.

భూగర్భజలాల సంరక్షణ బాధ్యత అందరిది



● సీజీడబ్ల్యూబీ సౌత్ రీజియన్ హైదరాబాద్ రీజినల్ డైరెక్టర్ జి.క్రిష్ణ మూర్తి

● విద్యార్థులు భూగర్భ జలాల పై పరిశోధనలు చేయాలి ప్రొ.గుండా ప్రభాకర్

నవ తెలంగాణ-ఓయూ

భూగర్భ జలాల సంరక్షణ బాధ్యత విద్యార్థులపై ఉందని, భూగర్భజలాలు వినియోగం సంరక్షణ కోసం విద్యార్థులు గ్రామాల్లో ప్రజలను చైతన్యం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీజీడబ్ల్యూబీ సౌత్ రీజియన్ హైదరాబాద్ రీజినల్ డైరెక్టర్ జి.క్రిష్ణ మూర్తి కోరారు. శుక్రవారం ఓయూ సైన్సు కళాశాల జియాలజీ విభాగం (భూగర్భ శాస్త్రం), సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్ సౌత్ రీజినల్, హైదరాబాద్ వారి సంయుక్త ఆధ్వర్యంలో భూగర్భ శాస్త్ర సెమినార్ హాల్లో "భూగర్భ జలాల సమస్యలు - తెలంగాణ రాష్ట్రంలో వాటి మేనేజ్మెంట్"8 అనే అంశంపై పీహెచ్‌డీ, యం ఎస్సి విద్యార్థులకు రెండు రోజుల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. దేశంలో రానురాను వర్షపాతం తగ్గిపోతున్న క్రమంలో భూగర్భ జలాలు వినియోగం పెరిగిపోతున్న క్రమంలో భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయన్నారు. అవసరానికి మించి భూగర్భజలాలు వినియోగించకుండా పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. దానికి విద్యార్థుల యొక్క కృషి ఎంతో ఉందన్నారు. మరోవైపు తమ సంస్థ చేస్తున్న సేవలు పరిశోధనలు వివరించారు. భూగర్భ జలాల సంరక్షణ కోసం కృషి చేసే విద్యార్థులకు, సంస్థలకు తమ సహకారం ఉంటుందన్నారు.

నూతన భూగర్భజలాలు నియమ నిబంధనలను వివరించారు. భూగర్భ శాస్త్ర ఓయూ విభాగం హెడ్ ప్రొ.గుండా. ప్రభాకర్ మాట్లాడుతూ జీవితంలో ప్రతి ఒక్కరికి భూగర్భజలాలు ఎంత వరకు ఉపయోగ పడుతున్నాయో వివరించారు. తాగునీరు నుండి వ్యవసాయానికి ప్రాధాన్యం ఉందని దీనికి నీరే ప్రధానమన్నారు. తమ విభాగం లో భూగర్భజలాలు పెంపు, సంరక్షణ కోసం చేస్తున్న కృషి, పరిశోధనలు వివరిం చారు. అనంతరం కార్యక్ర మంలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికేట్స్ అందజేశారు. కార్యక్రమంలో సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్ ప్రతిని ధులు డా. యం.సుధీర్ కుమార్, శ్రీమతి వి.ఆర్.రాణి, ప్రసంగించారు. కార్యక్ర మంలో డీన్ ప్రొ.కరుణ సాగర్, ప్రొ.ఐ. పాండురంగా రెడ్డి, మాధవ్, మధు సూదన్, సత్యకుమార్, రాఘవేంద్ర, డా.లింగం, డా.రాజేంద్ర ప్రసాద్, డా.ఆర్.జానయ్య, పీజీ, పీహెచ్డీ విద్యార్థులు, ఉద్యోగులు, భూగర్భజలాలు నిపుణులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు మాజీ కార్పొరేటర్ రాజీనామా



నవతెలంగాణ-అంబర్‌పేట:

బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ కార్పొరేటర్ పులి జగన్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు శుక్రవారం పటేల్ నగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 30 సం. నుండి ప్రజాక్షేత్రంలో ప్రజాసమస్యల పరిష్కారానికి, అంబర్‌పేట డివిజన్‌లో టీడీపీ పార్టీ బలోపేతానికి కషి చేశానన్నారు. 2002లో నన్ను గుర్తించి నారా చంద్రబాబు నాయుడు కార్పొరేటర్‌గా అవకాశం ఇవ్వడం జరిగిందని ఎంఐఎం అభ్యర్థులపై రెండుసార్లు కార్పొరేటంగా విజయం సాధించి 2015 జనవరి 1న బీఆర్ఎస్ పార్టీలో తలసాని శ్రీనివాస్ సమక్షంలో పార్టీలో చేరడం జరిగిందన్నారు. 2016లో జరిగిన జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కార్పొరేటర్‌గా అవకాశం రావడం.. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థి ఉన్న కాలేరు వెంకటేశ్ నీ ఎమ్మెల్యేగా గెలుపు కోసం అంబర్ పేట డివిజన్ నుండి 8500 ఓట్లు వేసి విజయానికి కృషి చేశానన్నారు. కాలేరు వెంకటేశ్ విజయం సాధించిన తరువాత అంబర్ పేట కార్పొరేటర్ లో ఉన్న నన్ను అణిచివేసేందుకు నాకు టికెట్ రాకుండా అన్యాయం చేశారన్నారు. ఈ కార్య క్రమంలో రాజీనామా చేసిన నాయకులు నాగేష్ గౌడ్ తదితరులున్నారు.

8 రోజుల్లో రూ. 48 కోట్ల నగదు సీజ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన రోజు నుంచి నగరంలో పోలీసులు ప్రత్యేక తనిఖీలను నిర్వహిస్తున్నారు. నగరంలో ఎక్కడికక్కడ ప్రత్యేక చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి తనిఖీలను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ 8 రోజుల్లో పోలీసులు గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా రూ. 48,94,33,215 (నలభై ఎనిమిది కోట్ల తొంబై నాలుగు లక్షల ముప్పై మూడు వేల రెండు వందల పదిహేను రూపాయలు) నగదును సీజ్ చేశారు. శుక్రవారం ఒక్కరోజే రూ. 26,664 సీజ్ చేయగా 15 ఎఫ్.ఐ.ఆర్‌లు నమోదు చేశారు. ఇప్పటి వరకు 663 నమోదు చేశారు. ఇక 4,563 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఇప్పటి వరకు 1022 కేసులు నమోదు చేసిన పోలీసులు 2712 బైండోవర్లు, 2195 నాన్ బెయిలబుల్ వారంట్‌లను నమోదు చేశారు. 5,715 వాల్ రైటింగ్‌లను, 86,240 పోస్టర్లు, 29,904 బ్యానర్లను తొలగించారు. ఇప్పటి వరకు మొత్తం 47 అనుమతి లేకుండా సమావేశాలు నిర్వహించినట్టు పోలీసులు గుర్తించారు.

ఇక ఎక్సైజ్ శాఖ ద్వారా శుక్రవారం 121 లీటర్ల మద్యంను సీజ్ చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కింద 9 కేసులు నమోదు కాగా, మలక్‌పేట్ 1, గోషామహల్-1, ఖైరతాబాద్ -2, చార్మినార్ 1 సంబంధిత పార్టీ ప్రతినిధులపై కేసులు నమోదు చేశారు.

మర్రి రాజశేఖర్‌రెడ్డి సేవా కార్యక్రమాలు భేష్



● భారత స్టార్ షూటర్ ఇషా సింగ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

మర్రి అరుంధతి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని స్థాపించి పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలను అందిస్తున్న బీఆర్ఎస్ మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి స్ఫూర్తి యువతకు స్ఫూర్తి ప్రదాత అని భారత స్టార్ షూటర్ ఇషా సింగ్ అభిప్రాయపడ్డారు. శుక్రవారం దుండిగల్‌లోని అరుంధతి ఆస్పత్రిని సందర్శించిన ఇషా అక్కడ వైద్యం తీసుకుంటున్న పేషంట్లతో ముచ్చటించారు. డాక్టర్లు ఇస్తున్న ట్రీట్‌మెంట్ ఎలా ఉందని, సదుపాయాలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఉచితంగా మంచి వైద్యం అందిస్తున్నారని రోగులు సంతృప్తి వ్యక్తం చేశారు. రోజుకి దాదాపు 1200 మందికి పైగా ఉచితంగా వైద్య సేవలందించడంతో పాటు గుండె సర్జరీలు మొదలు అన్ని ఆపరేషన్లు పైసా తీసుకోకుండా చేస్తుండటం పట్ల ఇషా హర్షం వ్యక్తం చేశారు. అమ్మకి ఇచ్చిన మాట మేరకు ఇంత పెద్ద హాస్పటల్ నిర్మించి, పేదలకు ఉచితంగా వైద్యం అందిస్తున్న మర్రి రాజశేఖర్ రెడ్డిది చాలా గొప్ప మనసు అని కొనియాడారు. అనంతరం అరుంధతి వైద్య కళాశాల విద్యార్థులతో కొద్ది సేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మర్రి లక్ష్మణ్‌రెడ్డి, వైద్యులు హర్షవర్ధన్ రెడ్డి, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంగీత నృత్య సాహిత్య రూపక సహితం తెలుగు కళా వైభవం



నవతెలంగాణ-కల్చరల్

మోహన్ ట్రస్ట్ నిర్వహణలో తెలుగు కళా వైభవం పేరిట శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై బుధ, గురు,శుక్ర వారాలలో విశిష్ట వైవిధ్య ప్రదర్శనలు జరిగాయి. తొలి రోజు బుధవారం నాట్య గురువులు జయశ్రీ రాజ్ కుమార్,కాంచన,లలిత శిష్య బృందం వారి కు పైగా నర్తకీమణులు నాట్య సంరంభం లో ప్రేక్షకులను ముంచెత్తారు. గురువారం గతం లో ఎందరో ఉద్దండ సాహితీ పండితులు ప్రదర్శించిన భువన విజయం సాహితీ రూపకం ప్రదర్శించారు ప్రొఫెసర్ డాక్టర్ ముదిగొండ శివ ప్రసాద్ మహామంత్రి తిమ్మరుసు గా ప్రొఫెసర్ జీ. ఎం.శ్రీదేవి కృష్ణ రాయలుగా డాక్టర్ అక్కిరాజు రామ కృష్ణ తెనాలి రామకృష్ణ గా శ్రీనివాస్ రావు అల్లసాని పెద్దన గా మల్లాది గోపాల కృష్ణ నంది తిమ్మన గా భట్టుమూర్తి గా మోహన్ గాంధీ తదితరులు పాల్గొన్నారు. కాగా అందరూ సాహితీ పండితులు కావటం వల్ల వొకరుని మించి వొకరు తమ పాండితీ ప్రకర్ష ప్రదర్శనకు పోటీ పడటం ఆసక్తి కలిగించినా అప్రస్తుతంగా కూడా రూపకం సాగింది. నర్తకిని నాట్యాన్ని మాత్రమే కాక ఆమెను వర్ణిస్తూ రామకృష్ణ పాత్రధారి పద్యాలు శ్రుతి మించాయి అలాగే భట్టు మూర్తి శాస్త్రీయ గానం లో శ్రవ్యత ఆకట్టుకోగ, వొక సందర్భం లో పాత్రను మరచి వ్యాఖ్యాత గా మారిపోయారు.ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమం లో ఆంధ్ర ప్రదేశ్ అధికార భాషా సంఘం చైర్మెన్ విజయ బాబు పాల్గొని రూపకం లో పాత్రధారుల ను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పక్షాన సత్కరించారు. ఆంగ్ల భాషను తెలుగుతో పాటు నేర్చుకోవాల్సిన అవశ్యకత ఉందని అందుకనే తమ రాష్ట్రం లో ముఖ్య మంత్రి ఆంగ్లానికి ప్రాధాన్యత ఇచ్చారని చెప్పారు. శుక్ర వారం లలిత సినీ సంగీత కార్యక్రమం జరిగింది. ప్రముఖ గాయకులు బాల కామేశ్వర రావు బాపు శాస్త్రి, రమణ, అమని,సురేఖ, తదితరులు అలనాటి పాటలతో శ్రోతలను మైమరపించారు.

గంగాధరుడు గీతా గాంధర్వ సుధా ర్ణవుడు

మోహన్ ట్రస్ట్ నిర్వహణ లో శ్రీ త్యాగ రాయ గానసభ ప్రధాన వేదిక పై జరిగిన తెలుగు కళా వైభవం మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా విఖ్యాత గాయకుడు గీతా ప్రచరకులు గంగాధర్ శాస్త్రి కి గీతా గాంధర్వ సుధా ర్ణవ బిరుదు తో సత్కరించారు ముఖ్య అతిథిగా బి. సీ. కమిషన్ చైర్మెన్ డాక్టర్ వకుళ భరణం కృష్ణ మోహన రావు పాల్గొని గంగాధర్ ను సత్కరించి మాట్లాడారు.గంగాధర్ జర్నలిస్ట్ గా జీవితం ఆరంభించి తదుపరి గాయకుడు పేరు పొంది అనంతరం గీతా గానం తో అధ్యాత్మిక వేత్త గా దేశ విదేశాల్లో ఖ్యాతి తెచ్చుకున్నారని వారు నేటి తరాలకు మార్గదర్శనం చేస్తున్నారని ప్రశంసించారు.ఇదే వేదిక పై తో ప్రొఫెసర్ జీ.ఎం.శ్రీదేవి ని గాంధర్వ నట భూషిని బిరుదు తో సామాజిక వేత్త ముని రాజమ్మ ను ఆత్మీయంగా సత్కరించారు.వేదిక పై దైవజ్ఞ శర్మ సామాజిక సేవకులు రామచంద్ర రావు,రాధాకృష్ణ, శశి బాల తదితరులు పాల్గొన్నారు గాంధీ కార్యక్రమాన్ని నిర్వహించారు



ఇస్రో దేశ గౌరవానికి మణిహారం



● బి. సీ.కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళ భరణం కృష్ణమోహన్ రావు

నవతెలంగాణ-కల్చరల్

ఇండియన్ స్పేస్ రీసెర్చ్ సెంటర్ ఇస్రో దేశ గౌరవానికి మణిహారం వంటిదని బి. సీ.కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళ భరణం కృష్ణమోహన్ రావు అన్నారు. ఆ సంస్థలో పని చేసే ప్రతి శాస్త్రవేత్త ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన వారని ఆయన పేర్కొన్నారు. రవీంద్రభారతి లోని సమావేశ మందిరం లో భారత రత్న సర్ సీ.వీ. రామన్ 135 వ జయంతి సందర్భంగా బెంగళూర్ లోని ఇస్రో లో చంద్రయాన్ 3ప్రయోగం లో కీలక విభాగం లో విధులు నిర్వహించిన శాస్త్రవేత్త జే. ఎ.కమలాకర్ ను ఆకృతి సీ.వీ. రామన్ ప్రతిభా పురస్కారం తో సత్కరించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న లోక్ సత్తా అధినేత డాక్టర్ జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాలలో భారత దేశ శాస్త్రవేత్తలు ప్రపంచం లో ఎవరికీ తీసిపోరన్నరు. కమలా కర్ చంద్రయాన్ విభాగాల తో పాటు విక్రమ్ ల్యాండర్ చంద్రుని పై దిగే ప్రదేశ ఎంపికలోనూ సహకారం అందించారని వివరించారు. రామన్ తరువాత మరే భారత శాస్త్రవేత్త కు నోబెల్ బహుమతి రాలేదని భవిష్యత్తు లో కమలాకర్ లాంటి శాస్త్రవేత్తలు అట్టి గౌరవం పొందాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. వేదిక పై ఆకృతి సుధాకర్ , నటి సబిత, తదితరులు పాల్గొనగా ఫెక్కి సీ ఎం. డీ అచ్యుత జగదీష్ అధ్యక్షత వహించారు

'జనసేన గెలుపునకు బీజేపీ శ్రేణులు కృషి చేయాలి'



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

మిత్ర ధర్మాన్ని పాటిస్తూ బీజేపీ బలపరిచిన జనసేనాని పార్టీ సింబల్ అయిన గాజు గ్లాస్ గుర్తును ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్ళవలసిందిగా.. అలాగే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు తెలిపారు. బోయినపల్లిలోని పార్టీ కార్యాలయంలో బీజేపీ జనసేన మిత్రపక్ష ఎన్నికల ప్రచార కార్యక్ర మాలపై బీజేపీ జనసేన నాయకులు కార్యకర్తలు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వడ్డేపల్లి మాట్లాడుతూ బీజేపీ జనసేన అలయన్స్ లో కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని జనసేనకు కేటాయించడం వలన బీజేపీ శ్రేణులు అందరూ శక్తి వంచన లేకుండా జనసేన కార్యకర్తలతో కలిసి జనసేన గెలుపునకు కృషి చేయవలసిందిగా కోరారు. బీజేపీ నాయకుడు హరీష్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎన్డీఏ భాగస్వామి అయినా జనసేనతో కలిసిమెలిసి పనిచేయాలని నాయకులు కార్యకర్తలు ఏ విధమైన భేషజాలకు పోకుండా కలిసి పనిచేస్తూ కూకట్‌పల్లి అభ్యర్థి ముమ్మడి ప్రేమ్ కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీతరపున కాంతారావు, ఇతర నాయకులు, జనసేన తరపున నాగేంద్ర తదితరులు ప్రసంగిస్తూ ఉమ్మడి కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.



బీజేపీ ఎల్‌బీ నగర్ అభ్యర్థి గా నామినేషన్ వేస్తున్న సామ రంగా రెడ్డి

నవతెలంగాణ-ఎల్బీనగర్